




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

సోమవారం 18-8-2025 పేజీలు: 19


## విశాఖలో భారీ వర్షం



- స్తంభించిన జనజీవనం
- జిల్లా వ్యాప్తంగా 358. 8 మిల్లీమీటర్ల వర్షపాతం
- బంగాళాఖాతంలో మరో అల్పపీడనం
- మంగళవారం దక్షిణ ఒడిస్సా-ఉత్తరాంధ్ర తీరాలను తాకే అవకాశం

**విశాఖపట్నం, ఆగస్టు 17, రీజనల్ బ్యూరో:** గడచిన రెండు రోజుల్లో విశాఖ జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీనివలన జనజీవనం అస్తవ్యస్తమైంది. జిల్లా వ్యాప్తంగా శని ఆదివారాల్లో ఎడతెరిపిలేని వర్షాలు కురిసాయి. నగరంలోని అనేక చోట్ల మురుగు కాలువలలో వ్యర్ధాలు పేరుకుపోవడంతో వరద నీరు రోడ్లమీద కు వచ్చింది. దీనివలన పలుచోట్ల రవాణా వ్యవస్థ ఇబ్బందికరంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఎర్రగడ్డ వద్దకు చేరుకుని అందులో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించే ఏర్పాటు చేశారు. ఇది ఇలా ఉండగా పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడింది. ఇది ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిస్సా తీరాల (తరువాయి 2వ పేజీలో)

## నేడు జిల్లాలో అన్ని పాఠశాలలకు సెలవు

### జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** అల్పపీడనం ప్రభావంతో ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విశాఖపట్నం జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు సోమ వారం సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. విద్యార్ధుల రక్షణ, భద్రత దృష్ట్యా ముందస్తుగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు యాజమాన్య పాఠశాలలకు సెలవు ప్రకటించిన్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు సంబంధిత జిల్లా అధికారుల ద్వారా ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు.

## ప్రమోషన్ వద్దు ఉన్న సీటే ముద్దు..!



- ఇదీ జీవీఎంసీ ఇంజినీర్ల తీరు
- కార్పొరేషన్‌ని వదిలివెళ్లేందుకు ఇష్టపడని ఉద్యోగులు
- డీఈలుగా ప్రమోషన్ వచ్చినా వదులుకుంటున్న వైనం
- ఒకే విభాగంలో ఏళ్ల తరబడి పాతుకుపోయిన సిబ్బంది

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

అందరూ ప్రమోషన్ కోసం ఎదురూ చూస్తుంటారు. కానీ విచిత్రంగా జీవీఎంసీలో మాత్రం.. ప్రమోషన్ వద్దు.. ఉన్న సీటే ముద్దు అంటున్నారు. జీవీఎంసీలో ప్రధాన ఇంజనీర్ కార్యాలయంలో పుష్కరకాలంగా పనిచేసేందుకు ఇష్టపడుతున్నారు. ఇందుకోసం పదోన్నతులను సైతం వదులుకోడానికి సిద్ధపడుతున్నారు. గ్రేటర్‌ని వదిలి పదోన్నతిపై వేరే కార్పొరేషన్ లేదా మున్సిపాలిటీకి బదిలీపై వెళ్లడానికి ఇష్టపడడం లేదు. మహా విశాఖ నగర పాలక సంస్థ.. ఏటా వందల కోట్ల నిధులు ఖర్చు చేసే సంస్థ. రాష్ట్రంలో అతి పెద్ద కార్పొరేషన్. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులతో కలిపి అత్యధికమంది విధులు నిర్వర్తిస్తున్న కార్పొరేషనూ ఇదే. స్మార్ట్ సిటీ, అమృత్‌గా ఎంపికైన తర్వాత.. పనులతో పాటు నగరం కూడా శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. ఫలితంగా రాష్ట్రం చూపు విశాఖ నగరంవైపు పడింది. దీంతో.. జీవీఎంసీకి ప్రాధాన్యం పెరిగింది. దీంతో.. పాడి ఆవులాంటి ఈ సంస్థని వదిలి వేరే ప్రాంతానికి బదిలీపై వెళ్లాలన్నా, తాము పనిచేస్తున్న జోన్ నుంచి వేరే జోన్‌కు వెళ్లాలన్నా ఇష్టపడటం లేదు. ముఖ్యంగా ఇంజినీరింగ్ విభాగంలో ఈతరహా కులాసారాయుళ్లు రాజ్యమేలుతున్నారు. సాధారణంగా కార్పొరేషన్‌లో ఒక చోట మూడు నుంచి మూడున్నరేళ్లు మాత్రమే పనిచెయ్యాలి. కానీ.. ఏళ్ల తరబడి.. ఒకే విభాగంలోనే ఉండిపోతూ అంతా తమ కనుసన్నల్లో నడిపిస్తున్నారు.

**వారు చెప్పిందే వేదం...**


ఓ స్థాయి పదోన్నతి లభిస్తే చాలు.. ఆ కుర్చీ నుంచి కదిలేందుకు (తరువాయి 6వ పేజీలో)

## కొండవాలు ప్రాంతాల్లో.. భయం భయం!



- ప్రమాద ఘంటికలు
- కొండవాలు ప్రాంతాలకు పెనుముప్పు
- ఎడతెరిపి లేని వర్షాలతో ఆందోళన
- ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బ్రతుకుతున్న జనం
- బిక్కుబిక్కుమంటూ అనుక్షణం టెన్షన్
- అప్రమత్తమైన అధికారులు

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)



భారీ వర్షాలతో నగరం అతలాకుతలమవుతుంది. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కుండపోత వర్షం కారణంగా రహదారులన్నీ చెరువులుగా మారాయి. లోతట్టు ప్రాంతాలన్నీ మునిగిపోయాయి. మురుగు కాలువల నుంచి వర్షపు నీరు జనా వాసాల్లోకి వచ్చేస్తుంది. భారీ వర్షం కారణంగా చాలా వరకు జనం (తరువాయి 2వ పేజీలో)

## ఏయూ ముగ్గురు పూర్వ రిజిస్ట్రార్‌లకు అరెస్టు వారెంట్




2వ పేజీలో

## మత్స్యకారులు వేటకు వెళ్లొద్దు

- వాయుగుండం ప్రభావం
- నేడు, రేపు భారీ వర్షాలు



6వ పేజీలో

### ఏయూ ముగ్గురు పూర్వ రిజిస్ట్రార్‌లకు

# అరెస్టు వారెంట్




(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

ఆంధ్ర విశ్వ కళా పరిషత్ కు చెందిన ముగ్గురు పూర్వ రిజిస్ట్రార్ లకు అరెస్టు వారంటూ జారి అయింది. కోర్టు ఆదేశాలు ధిక్కరించినందుకు గాను ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ ఆగస్టు 14 వ తేదీన అరెస్టు వారెంట్ జారీ చేశారు. సీనియర్ కౌన్సిల్ డి.వి. సీతా రామమూర్తి, అడ్వకేట్ ఎన్. అశ్విని కుమార్ వాదనలను పరిగణలోకి తీసుకున్న జస్టిస్ గన్నమనేని ఈ ఆదేశాలను వెలువరించారు. ఆంధ్ర విశ్వ కళా పరిషత్ లో రిజిస్ట్రార్ లుగా పని చేసిన ఆచార్య వెలగపూడి ఉమామహేశ్వరరావు, ఆచార్య కే. నిరంజన్, ఆచార్య వద్దాది కృష్ణమోహన్ కోర్టుకు గైర్హాజరు కావడంతో న్యాయమూర్తి అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. ఆంధ్రా యూనివర్సిటీ రంగస్థల విభాగానికి చెందిన ముగ్గురు అధ్యాపకులు తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ కోర్టును ఆశ్రయించారు. రంగస్థలం విభాగానికి చెందిన శాశ్వత అధ్యాపకులు అందరూ 1999లో ఉద్యోగ విరమణ చెందడంతో నాటి వైస్ చాన్సలర్ రొక్కం రాధాకృష్ణ, రిజిస్ట్రార్ ఆచార్య జె ఎం. నాయుడు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఆమోదంతో ముగ్గురు అధ్యాపకులను విధుల్లోకి తీసుకున్నారు. రంగస్థల విభాగంలో డాక్టరేట్ చేసిన మల్లెల రాజేంద్రప్రసాద్, మరపట్ల భాస్కర రావు, మీగడ శశి భూషణ్ స్వామి విధుల్లోకి చేరారు. రంగస్థలం విభాగానికి శాశ్వత అధ్యాపకుల అవసరం ఉన్నప్పటికీ మీరు ముగ్గురిని రెగ్యులర్ చేయలేదు. అదే విధంగా స్కేల్ కూడా అమలు చేయలేదు. దీంతో 2011లో వీరు ముగ్గురు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. 2016 జనవరి ఏడో తేదీన బడ్జెట్ వేకెన్సీ లలో ఈ ముగ్గురిని రెగ్యులర్ చేయాలని ఏపీ హైకోర్టు తీర్పు వెలువరించింది. అప్పటి వైస్ చాన్సలర్ ఆచార్య జి. ఎస్. ఎన్. రాజు కోర్టు ఉత్తర్వులు త్వరితగిన అమలు చేయమని ఆదేశించినప్పటికీ నాటి రిజిస్ట్రార్ ఆచార్య వెలగపూడి ఉమా మహేశ్వరరావు ఈ విషయాన్ని పెద్దగా పరిగణలోకి తీసుకోలేదు. ఆరు నెలలు లోగా కోర్టు ఆదేశాలు అమలు చేయాల్సి ఉండగా ఫుల్ బెంచ్ అపీల్ కు వెళ్లారు. యూనివర్సిటీ వాదనలను ఫుల్ బెంచ్ పరిగణలోకి తీసుకోలేదు. ఆ తర్వాత వచ్చిన రిజిస్ట్రార్ ఆచార్య కే నిరంజన్ సుప్రీం కోర్టు ను ఆశ్రయించారు. హై కోర్టులో వాదనలు వినిపించుకోవాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. అయినప్పటికీ ఆ తర్వాత వచ్చిన రిజిస్ట్రార్ లు ఆచార్య వద్దాది కృష్ణమోహన్ తదితరులు అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను బేఖాతరు చేయడం యూనివర్సిటీ అలసత్వానికి నిదర్శనం. కోర్టు ఎప్పటికప్పుడు ఆదేశాలిస్తున్నప్పటికీ రిజిస్ట్రార్లు పట్టించుకోలేదు. ఉద్దేశ్య పూర్వకంగానే వీరు జాప్యం చేస్తున్నారని కోర్టు భావించి ఆగస్టు 14 వ తేదీన ప్రస్తుత, ముగ్గురు పూర్వ రిజిస్ట్రార్ లు అందరూ వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని జూలై 24 న ఆదేశాలు ఇచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు ప్రస్తుత రిజిస్ట్రారు ఆచార్య ఈ.ఎన్. ధనుంజయరావు హాజరయ్యారు. కోర్టుకు గైర్హాజరైన ఆచార్య వెలగపూడి ఉమామహేశ్వరరావు, ఆచార్య కే. నిరంజన్, ఆచార్య వద్దాది కృష్ణమోహన్ పట్ల న్యాయమూర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ కోర్టు పట్ల నిర్లక్ష్యం తగదని పేర్కొని వారికి అరెస్టు వారెంట్ జారీ చేశారు. నూరేళ్ల చరిత్ర కలిగిన ఆంధ్ర విశ్వ కళా పరిషత్ కళల విభాగాన్ని చిన్న చూపు చూడడంతో వ్యవహారం అరెస్టుల వరకు వెళ్ళింది.

# కొండవాలు ప్రాంతాల్లో భయం భయం!

(మొదటి పేజీ తరువాయి)

బయటకు రాలేని పరిస్థితి ఏర్పడింది.వర్షాభావ పరిస్థితులు కారణంగా అధికారులు ముందే ప్రజలకు హెచ్చరించడం జరిగింది. అయితే ఇది ఇలా ఉండగా ఎడతెరిపి లేని వర్షాలతో కొండవాలు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గతంలో తుఫాన్ ల కారణంగా భారీ స్థాయిలో వర్షాలు కురవడంతో విశాఖ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ కారణంగా ఆస్తి నష్టం,ప్రాణ నష్టం వాటిల్లుతోంది. ఏటా రుతుపవన వర్షాల మూలంగా కొండచరియలు విరిగిపడటం సర్వసాధారణంగా మారే పరిస్థితులు నెలకొన్నాయి. గతంలో వర్షాల కారణంగా హనుమంతు వాక పరిధిలో కొండరాళ్లు జారి పడి నానా భీభత్సం సృష్టించాయి. పలు వ్యవస్థలపై ప్రభావం ఇతర ప్రకృతి వైపరీత్యాల మాదిరిగా కాకుండా కొండచరియల మూలంగా రాళ్ల స్థానభ్రంశం, అడవుల క్షీణత, ఆస్తినష్టం,ప్రాణనష్టం, రోడ్లు దెబ్బతినడం, నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడటం వంటి సమస్యలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.

**భారీ వర్షంతో ప్రజల ఆందోళన..**

ఆదివారం కురిసిన భారీ వర్షం కారణంగా కొండవాలు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు ఆందోళనకు గురయ్యారు. గతంలో వర్షాలు కారణంగా కొండ చరియలు విరిగి పడి తీవ్ర నష్టం వాటిల్లడంతో స్థానికులు భయానికి గురవుతున్నారు. ఈ ప్రాంతాల్లో ఉండే పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ఈ ప్రమాదాల బారిన పడి తీవ్రంగా గాయపడటమో లేదా మృతి చెందటమో జరుగుతుంది. దీంతో ఎడతెరిపి లేకుండా అలా వర్షాలు కురుస్తూ ఉంటే భయాందోళనకు గురవుతున్నారు. భారీ వర్షం కారణంగా తమ ప్రాణాల అరిచేతులలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటున్నారు.

**గోపాలపట్నంలో అదే పరిస్థితి ?..**

గతంలో గోపాలపట్నం ప్రాంతంలో కూడా ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడినట్లు తెలుస్తుంది. దీంతో తాజాగా వర్షాలు భారీగా కురుస్తూ ఉండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో రామకృష్ణనగర్ కాళీమాత గుడి దారిలో కొండచరియలు విరిగిపడ్డాయి. పలు ఇళ్లకు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మిగతా ఇళ్లకూ ప్రమాదం పొంచి ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని జీవీఎంసీ అధికారులు హెచ్చరించారు. గోపాలపట్నంలో చాలా ఇళ్లు కొండవాలు ప్రాంతంలోనే ఉంటాయి. కొండదిగువన కూడా పెద్ద సంఖ్యలో ఇళ్ల నిర్మాణాలు ఉన్నాయి. దీంతో ఆ ప్రాంత వాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

**ప్రమాదకర ప్రాంతాలు..**

విశాఖ నగరంలో నడిబొడ్డున నగరంలోని తూర్పు నుంచి ఇటు పశ్చిమ నియోజకవర్గం వరకూ అటు గాజువాక పెందుర్తిలోనూ కొండవాలు ప్రాంతాల్లోనే ఎక్కువగా ఇళ్లు వెలిసాయి. కొండచరియలు విరిగిపడితే ఇక అంతే. ప్రాణాలు మిగలవు. అయినా వేరే దారి లేక అక్కడే చాలా మంది జీవిస్తున్నారు. విశాఖ తూర్పు నియోజకవర్గం మొదలుపెట్టి ఉత్తర నియోజకవర్గం, పశ్చిమ నియోజకవర్గం, పెందుర్తి, గాజువాక ప్రాంతాల్లో ఎక్కువగా కొండవాలు ప్రాంతాలు ఉన్నాయి. రెండు దశాబ్దాల నుంచీ ఇక్కడ పక్కా ఇళ్ల నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా.. వీరి సమస్యలు మొదటికి రావడం పరిపాటి అవుతోంది. వర్షాలు పడినప్పుడల్లా ఇక్కడ బితుబితుకుమంటూ ఉండటమే. తూర్పు నియోజకవర్గంలోని హనుమంతువాక, హెచ్ బీ కాలనీ చివర్లలో, పశ్చిమ నియోజవర్గంలోని గోపాలపట్నం, పెందుర్తి పరిధిలోని సింహాచలం భూముల్లో.. ఇటు నార్త్ నియోజవర్గంలోని కైలాసపురం, మురళీనగర్ ప్రాంతాల్లో కొండవాలు ఇళ్లు ఉన్నాయి.

**ప్రమాదమని తెలిసినా అక్కడే నివాసాల ఏర్పాటు..**

వానాకాలం కాలం వస్తే కొండ వాలు ప్రాంతమంతా వణకాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. నివాసానికి అనువైన ప్రాంతాలు లేకపోవడంతో ప్రమాదమని తెలిసినా ఆక్కడే నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. కానీ వానాకాలం వస్తే మాత్రం వారంతా బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. ఎటు వెళ్లలేని పరిస్థితులు నెలకొనడంతో తప్పనిసరిగా కుటుంబాలతో అక్కడే ఉండాల్సి వస్తుంది.

**ప్రమాదకరంగా మారుతున్న పరిస్థితులు..**

కొండవాలు ప్రాంతాలలో చాలామంది అక్కడ స్థలాలను ఆక్రమించుకుని ఇళ్లు కట్టుకున్నవే. ఇక ఈ ఇళ్లకి మార్గం వేయడానికి రోడ్డు నిర్మాణం కోసం తవ్వకాలు చేపట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి.ఇదే ఇప్పుడు ప్రమాదకరంగానూ మారుతోంది. కొండవాలు ప్రాంతంలో కొన్ని చోట్ల రిటైనింగ్‌వాల్ నిర్మాణం చేపట్టకపోవడంతో వర్షాలకు మట్టి జారి ఇళ్లు కూలిపోయే ప్రమాదం ఉందని ఈ ప్రాంతాల నివాసితులు ఆందోళన చెందుతున్నారు. ఒత్తిళ్లకు లోనై బలహీనపడి కొండచరియలు జారి పడుతున్నాయి.. ఏటవాలు, పెళుసైన రాళ్లు ఎక్కువగా ఉండే ప్రాంతంలోని కొండచరియల ఘటనలు ఎక్కువగా

**రసాయనిక చర్యల వల్లే ప్రమాదాలు..**

కొండవాలు ప్రాంతాల్లో రాళ్లు నిరంతరం సహజ, కృత్రిమ ఒత్తిళ్లకు గురవుతూ ఉంటాయి. వాతావరణంలో మార్పులవల్ల రాళ్లు నిరంతరం నెమ్మదిగా రసాయనిక చర్యలకు లోనవుతాయి. అదనంగా రాళ్లలో ఉన్న అల్యూమినియం ఆక్సైడ్ మట్టి పదార్థంగా రూపాంతరం చెందుతోంది. గాలికి, వర్షాలకు రాళ్లపైనుండే మట్టి పదార్థం తేలిగ్గా కొట్టుకొనిపోతుంది. పగుళ్లు ఉన్న చోట మాత్రమే మట్టి వాటి మధ్యనే ఉంటుంది. పడిన వర్షపు నీటికి పగుళ్ల మధ్య ఉన్న మట్టి ఆముదంమాదిరి జిగటగా మారి బరువైన రాళ్లు సులభంగా కిందికి జారిపోవడానికి దోహదం చేస్తుంది. ముందు జాగ్రత్తలతోనే రక్షణ కొండలు ఉన్న ప్రతిచోటా అదేవిధంగా జరగాలనేమీ లేదు. సిలికా ఎక్కువగా, అల్యూమినియం ఆక్సైడ్ తక్కువగా ఉండటంతో అవి గట్టిగా, దృఢంగా ఉండి పగుళ్లుబారవు. విశాఖపట్నం, విజయవాడ చుట్టూ కనిపించే రాళ్లలో సిలికా తక్కువగా, అల్యూమినియం ఆక్సైడ్ ఎక్కువగా ఉండటం వల్ల వాటికి గట్టితనం, దృఢత్వం తక్కువ. ఫలితంగా పగుళు బారడం, రసాయనిక చర్యలకు లోనై కొండచరియలు విరిగిపడటం వంటి సంఘటనలు చోటుచేసుకుంటాయి.

**జాగ్రత్తలు తీసుకోవాలి..**

కొండ ఇంటి భూవినియోగాన్ని సాధ్యమైనంత వరకు అరికట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. కొండచుట్టూ గోడను నిర్మిస్తే–కిందపడిన రాళ్లు ఎక్కువ దూరం విస్తరించకుండా రక్షణ కవచంగా పనిచేస్తుందని అంటున్నారు. స్థానిక వర్షపాతం,నేల లోపల భూగర్భ జలపీడనం, కంపనాల కదలికలు,ఏటవాలు అస్థిరతల్ని విశ్లేషించే సెన్సార్ ఆధారిత వ్యవస్థలు అందుబాటులో ఉండాలని పేర్కొంటున్నారు. ప్రమాదాలు జరిగే ప్రమాదకరమైన పటాలను తయారు చేసి ప్రదర్శించాలని, కొండచరియలు విరిగి పడటానికి కారణమయ్యే అంశాలపై అవగాహన పెంచితే ప్రజలూ జాగ్రత్తలు తీసుకుంటారని చెబుతున్నారు. నగరంలో భారీ వర్షాలు కారణంగా జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు చేపడితే ప్రమాద ముప్పు తగ్గే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు.జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని కోరుతున్నారు.

# విశాఖలో భారీ వర్షం

వద్ద కాగా జిల్లావ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో 358. 8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. మహారాణి పేటలో 66.6 మిల్లీమీటర్లు, సీతమ్మధారలో 49.8, పద్మనాభంలో 46.8, పెందుర్తిలో 43.4, భీమిలిలో 40. 6, ఆనందపురంలో 21. 2, పెదగంట్యాడ్లో 20. 0, గోపాలపట్టణంలో 19. 4, విశాఖ రూరల్ లో 19. 2, గాజువాకలో 17. 2, ములగడలో 14. 6 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. జిల్లా వ్యాప్తంగా సరాసరి 32. 6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. కేంద్రీకృతమైనట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలియజేసింది. ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ రానున్న 24 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉంది. దీని ప్రభావం వలన రెండు రోజులపాటు కోస్తాలో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విపత్తుల నిర్వహణ సంస్థ ఎం.డి హెచ్చరించారు.






## హోం మంత్రి అనిత సమక్షంలో ఘనంగా డీఎస్పీ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**నర్సీపట్నం, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** నర్సిపట్నం డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పోతురెడ్డి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూం మంత్రి అనిత సమాక్షంలో ఘనంగా జరిగాయి. పోలీస్ శాఖలో 35 ఏళ్ళ తన ప్రస్థానంలో ఎటువంటి రిమార్క్ లేకుండా ఎన్నో అవార్డులు రివార్డులు అందుకుంటూ పని చేసిన ప్రతి ప్రాంతంలో ఉన్నతాధికారుల మన్ననలు అందుకున్న డిఎస్పీ శ్రీనివాస్ ని అనిత శాలువ కప్పి సన్మానించారు.. డిఎస్పీ శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి హెూం మంత్రి అనిత ప్రత్యేకంగా డిఎస్పీ శ్రీనివాస్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని పోలిస్ శాఖలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని అనిత ఆశాభావం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాస్ జన్మదిన వేడుకుల్లో నర్సిపట్నం డివిజన్ పరిధిలోని పోలిస్ సిబ్బంది . అభిమానులు శ్రేయోభిలాషులు డిఎస్పీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## అచ్యుతాపురం సెజ్‌లో డ్రగ్స్ తయారీపై చర్యలు తీసుకోవాలి



**అచ్యుతాపురం, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** అచ్యుతాపురం సెజ్ లోని ఫార్మా కంపెనీలో అనుమతి లేకుండా డ్రగ్స్ తయారు చేస్తున్న యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదుచేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము డిమాండ్ చేశారు. డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారుల సోదాలు బహిర్గతం చేయాలి. అనుమతుల్లేకుండా డ్రగ్స్ తయారుచేసిన యాజమాన్యంపై అరెస్టు చేసి, కంపెనీ లైసెన్సులు శాశ్వతంగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీలన్నింటిలో సోదాలు చేసి, అనుమతుల్లేని తయారీదారులు, అందుకు సహకరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

## ఘనంగా ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం



**పాయకరావుపేట, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాయకరావుపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాయకరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆచంట రామకృష్ణ,దాసరి శ్రీనివాస కుమార్,మాజీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు జివిడి ప్రసాద్ బాబు, పల్లా ప్రసాద్,జి.శివప్రసాద్,వెలగా సత్యనారాయణ ప్రసాద్,కె.నాగార్జున,సఖిలేటి రాము,నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# నక్కపల్లి పోలీస్ స్టేషన్ నూతన భవనానికి శంకుస్థాపన చేసిన హోం మంత్రి అనిత





**నక్కపల్లి, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** నక్కపల్లి పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ వేడుకలో హెూం మంత్రి వంగలపూడి అనిత శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హెూం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఎన్డియే ప్రభుత్వంలో పోలీసు శాఖకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో గంజాయి నిర్మూలన కోసం 'ఈగిల్ వ్యవస్థ' ను ప్రవేశపెట్టి ఉక్కుపాదం మోపుతున్నామని పేర్కొన్నారు. సీఎస్ఆర్ నిధుల కింద ?2.5 కోట్లు కేటాయించిన హెటిరో సంస్థ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. వచ్చే నెల రోజుల్లోనే పోలీసు విభాగానికి కొత్త వాహనాలు అందజేస్తామని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున సీసీటీవీ కెమేరాల ఏర్పాటు జరుగుతోందని వివరించారు. మహిళలకు భద్రత, భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు. పోలీస్ శాఖలో కూడా వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. మహిళల రక్షణ కోసం 'శక్తి యాప్'ను సమర్థవంతంగా ఉపయోగిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విషయంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో రెండో స్థానంలో ఉందని, ఈ స్థానాన్ని మరింత మెరుగుపరచాలని కృషి చేస్తామని తెలిపారు. డిజిపి హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ హెటెరో గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ బండి పార్థసారథి రెడ్డిగారి సి.ఎస్.ఆర్. నిధుల ద్వారా రూ.2.5 కోట్ల వ్యయంతో ఈ భవనం నిర్మించనున్నారు. నూతన పోలీస్ స్టేషన్ ఆధునిక సదుపాయాలతో, ప్రజలకు సౌకర్యంగా, వేగవంతమైన సేవలను అందించే లక్ష్యంతో నిర్మించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా,అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, నర్సీపట్నం డిఎస్పీ పి.శ్రీనివాసరావు, అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ ఎం.శ్రావణి మరియు హెటెరో కంపెనీ ప్రతినిధులు అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ కుల్లాయి రెడ్డి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మూర్తి, సి.ఎస్.ఆర్ ఎగ్జిక్యూటీవ్ శ్రీనివాస్ ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది మరియు కూటమి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈ గోయ్యలను శుభ్రం చేయించి ప్రాణాలు కాపాడండి

## మహా ప్రభు అంటూ వేడుకుంటున్నా ప్రజలు

**అచ్యుతాపురం, ఆగస్టు 17, మేజర్ న్యూస్:**అచ్చుతాపురం పంచాయతీలో పంచాయితీ సిమెంటు రోడ్లు పైనుండి భారీ వాహనాలు వెళ్లడం వలన పంచాయతీ రోడ్లు పూర్తిగా నాశనం అయిపోయాయి. పరిశ్రమ నుంచి వచ్చే భారీ వాహనాల వల్ల స్థానిక పంచాయతీ రోడ్లు దారుణంగా దెబ్బతిన్నాయి దేవాలయాలు పంచాయితీ ప్రభుత్వ కార్యాలయాలు గ్రంథాలయం కార్యాలయాలకు వెళ్లే రోడ్డులో వెళ్లే సామాన్య ప్రజల కోసం వేసిన దారిలో భారీ వాహనాలు రాకపోకలు చెయ్యడంతో సిమెంట్ రోడ్లు పెద్ద పెద్ద గోతులతో భయంగా మారింది పాడైన పంచాయతీదారులన్నీ బాగు చేయాలని ప్రజలు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రోజు ట్రాఫిక్కు ఇబ్బందుల్లో తీవ్రంగా వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు కావున సంబంధించిన అధికారులు వెంటనే దీనిపై చర్యలు తీసుకొని సిమెంట్ రోడ్లను బాగు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు



# నేడు నాగులపల్లిలో రాష్ట్రస్థాయి కబాడీ పోటీలు



**మునగపాక, ఆగస్టు 18, మేజర్ న్యూస్:** యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ జన్మదిన సందర్భంగా ఆగస్టు. 18.19.20. తేదీలలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు స్త్రీలు మరియు పురుషులు. నాగులపల్లి గ్రామంలో వర్షం కారణంగా. రేకుల షెడ్డు కూడా నిర్మాణం ఏర్పాటు చేసామని దొడ్డి శ్రీనివాసరావు తెలిపారు, అనగా 18వ తేదీ సోమవారం సాయంత్రం ఐదు గంటలకు, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, సుందరపు విజయ్ కుమార్, సుందరపు సతీష్ కుమార్, ప్రగడ నాగేశ్వరరావు, బత్తుల తాతయ్య బాబు లు ప్రారంభిస్తారు. దీంట్లో భాగంగా ఈరోజు. ఎమ్మెల్యే పేరుతో టీ షర్ట్ లు కూడా పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో. దొడ్డి శ్రీనివాసరావు. ఊరుకుటి శ్రీను. కోటేశ్వరరావు. పొలమరసిట్టి నూకాలయ్య.గోసాల గోవిందా, మల్ల శివ, పిచ్చుక ఈశ్వరుడు, శివ, నాయుడు, హరి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విమానాశ్రయం రావడమే వారికి శాపమా..

**- కౌలువాడకు వెళ్లే రహదారికి వరదపోటు**

**- ఆరు గ్రామాల ప్రజల ఆవేదన పట్టని అధికారులు**





**భోగాపురం, ఆగస్టు 17, ఓమేజర్‌న్యూస్:** భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం రావడం అన్ని ప్రాంతాల అభివృద్ధి జరుగుతుందని చెప్పిన పాలకులు, అధికారులకు పలు సమస్యలు కళ్లెదుటే కనిపించినా పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. వర్షాలు పడే సమయంలో విమానాశ్రయంలో పడిన వర్షపు నీరు సవరవిల్లి నుండి కౌలువాడకు వెళ్లే ప్రధాన రహదారి వరద పోటుకు గురవుతుంది. దీంతో సుమారు ఆరు గ్రామాల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. వర్షం పడిన ప్రతిసారి రహదారి పూర్తిగా కోతకు గురవడంతో అటుగా రాకపోకలు సైతం నిలిచిపోతున్నాయి. ఒకటి రెండు రోజులు తర్వాత అధికారులు స్పందించి కోతకు గురైన రహదారిని మట్టితో పూడ్చి మమ అనిపిస్తున్నారు. తక్షణమే సంబంధిత రహదారి నిర్మాణం జరిగేలా అధికారులు పాలకులు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విమానాశ్రయం ప్రారంభమయ్యాక రహదారులను వేస్తామని చెప్పుతున్న అధికారులు ఇప్పుడున్న పరిస్థితుల్లో అటుగా వెళ్లే రహదారిపై మీరు నడిస్తే తెలిసేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు చొరవ తీసుకోకపోతే ఆయా గ్రామాల ప్రజలు సైతం రోడ్డెక్కి పరిస్థితి ఏర్పడుతుందంటూ అధికారులపై దుయ్యబడుతున్నారు.




## గ్రంథాలయములో పిల్లలకు పుస్తక పఠనం



**తెర్లాం, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** స్థానిక గ్రంథాలయంలో పిల్లల చేత పుస్తక పఠనం చేయించారు. ఆదివారం చదవడం మాకిష్టం అన్న కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి నిర్వహించారు. ఈ సందర్భంగా పోతన రచించిన భాగవత పుస్తకాన్ని పిల్లల చేత చదివించి వారికి భగవద్గీత శ్లోక పథనం కూడా చేయించారు. అలాగే ఇంగ్లీష్ పదాలను చదివించి అర్థాలు తెలుసుకునేలా ప్రోత్సహించారు. తీరిక సమయంలో గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం చేసి తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని వారికి సూచించారు .కార్యక్రమంలో ఆయనతోపాటు పాఠకులు పిల్లలు విద్యార్థులు ఉన్నారు.

# తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి

**పలుపత్రం ద్రావణం, దశపర్ణి కషాయం ప్రదర్శన**



**బొబ్బిలి, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** మండలంలోని గొల్లపల్లి యూనిట్ కృష్ణాపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో పలుపత్రం ద్రావణం మరియు దశపర్ణి కషాయం తయారీ ప్రదర్శన రైతుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్. వన్. పి. సూర్యలక్ష్మి మాట్లాడుతూ ం తక్కువ ఖర్చుతో ఆరోగ్యకరమైన పంటలు పండించడం ప్రకృతి వ్యవసాయం తోనే సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. ఈ ద్రావణాలు మొక్కలకు అవసరమైన సూక్ష్మపోషకాలను అందించడంతో పాటు పంటల వృద్ధి, ఎదుగుదలకు సహకరిస్తాయని వివరించారు. అలాగే, ఈ కషాయాలు రసం పీల్చే పురుగులు, కాయ తొలిచే పురుగులు, కాండం తొలిచే పురుగులు, లద్దె పురుగులు, రబ్బర్ పురుగులు వంటి అనేక రకాల కీటకాల నివారణలో సమర్థవంతంగా పనిచేస్తాయని చెప్పారు. సాంప్రదాయ ప్రకృతి ఆధారిత ఈ ద్రావణాల వాడకంతో రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని సూర్యలక్ష్మి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆమె తో పాటు ఐసిఆర్‌పి ఎస్.ఎస్. గారు, గొర్ల శ్రీరాములు, సిరాపు శ్రీరామ్, వంజరాపు రాధ, గొర్ల సత్యవతి, తేలు సునీతతో పాటు గ్రామంలోని మహిళా రైతులు, రైతు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం ఉంటుందా... మారుతుందా!

**● తెరపైకి జిల్లాల సరిహద్దులు మార్పు అంశం**

**● జిల్లాలో మూడు నియోజక వర్గాలపై విస్తృతంగా చర్చ**

**(విజయనగరం - మేజర్ న్యూస్)**

జిల్లా, మండల సరిహద్దులు మార్పు చేర్పులు అంశం తెరపైకి రావడంతో జిల్లాలో సరికొత్త చర్చ మొదలైంది. ప్రస్తుతం జిల్లాలో ఉన్న నియోజక వర్గాల్లో ఏదైనా పక్క జిల్లాలకు వెళతాయా... వెళితే ఏ నియోజకవర్గం వెళు తుంది అన్న చర్చ సాగుతోంది. అయితే మూడు నియోజక వర్గాలు మార్పుపై ఉహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పుడున్న జిల్లాలో ఒకటో రెండో నియోజక వర్గాలు పక్క జిల్లాలకు మారే అవకాశాలు ఉన్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.

### ఇదీ చర్చ

జిల్లాలో ఉన్న రాజాం నియోజకవర్గం మళ్ళీ శ్రీకాకుళం జిల్లాలోకి వెళుతుందనే వాదన వినిపిస్తోంది. ప్రస్తుతం ఉన్న శ్రీకాకుళం జిల్లాలో పలాస, ఇచ్చాపురం, టెక్కలి, పాతపట్నం నియోజవర్గాలతో కలిసి పలాస కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేస్తారనే ప్రచారం జరుగుతోంది. ఇదే జరిగితే శ్రీకాకుళం లో నాలుగు నియోజకవర్గాలు మాత్రమే ఉంటాయి. దీంతో రాజాంను అటు కలుపుతారన్న చర్చ సాగుతుంది. అక్కడ ప్రజలు, కొంతమంది నాయకులు కూడా శ్రీకాకుళం జిల్లాలో తమని కలపాలని కోరుతుండడంతో ఈ వాదన కార్యరూపం దాల్చే అవకాశం లేక పోలేదు.

బొబ్బిలి నియోజకవర్గం పార్వతీపురలో కలుపుతారనే చర్చ మరొకటి సాగుతోంది. అక్కడ ప్రజలు, నాయకులు కూడా ఈ వాదన బలంగా వినిపిస్తున్నారు. బొబ్బిలిలో దీనిపై ఇప్పటికే ఉద్యమం మొదలు పెట్టారు. బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన కూడా ఈ వాదనకు అనుకూలంగా ఉన్నారని, ప్రభుత్వ పెద్దల దృష్టిలో ఈ విషయం పెట్టారన్న ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉండగా ప్రస్తుత పార్వతీపురం మన్యం జిల్లాలో నాలుగు నియోజకవర్గాలు ఉండడంతో ఈ వాదన కార్యరూపం దాల్చే అవకాశాలు కొట్టి పారేయలేం.

శృంగవరపుకోట నియోజకవర్గం విశాఖపట్నం జిల్లాలో కలుస్తుందన్న మరో ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఈ నియోజక వర్గం విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఉంది. జిల్లా కూడా అదే అయితే పాలనా పరంగా బాగుంటుందని కొంత మంది ప్రజలు, నాయకులు అభిప్రాయం. భౌగోళికంగా కూడా ఇబ్బంది లేకపోవడంతో కలుపెందేందుకు ఎటువంటి ఇబ్బందులు లేకపోవడంతో ఈ వాదన కూడా బలంగా ఉంటుందని చెప్పడంలో అతిశయోక్తి కాదు.

### ఏదో ఒకటి... ఖాయమా!

జిల్లా, మండల సరిహద్దులు మార్పు పై ప్రభుత్వం మంత్రి వర్గ ఉప సంఘం ఏర్పాటు




చేసిన విషయం తెలిసిందే. ఉప సంఘం తొందర్లోనే పర్యటనలు చేసి అభిప్రాయాలు తెలుసుకోనుంది. ఈ నేపథ్యంలో జిల్లాలు సంఖ్య పెరిగి, శ్రీకాకుళం జిల్లా విభజన జరిగితే ఈ మూడు నియోజక వర్గాల నుంచి ప్రతిపాదనలు వచ్చే అవకాశం కనిపిస్తోంది. అయితే జిల్లా నైసర్గక స్వరూపం, విస్తీర్ణం, జనాభా చూసుకుంటే జిల్లా నుంచి ఒక నియోజకవర్గం వేరే జిల్లాకు మారే అవకాశం ఉంది. ప్రజల నుంచి బలమైన ప్రతిపాదన రాకుంటే ఇదే జిల్లా కొనసాగినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

## ప్రాథమిక సహకార పరపతి కేంద్రాల అభివృద్ధే టీడీపీ లక్ష్యం

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు**



**గుర్ల, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** వ్యవసాయ అభివృద్ధి రైతు శ్రేయస్సు కోసం ప్రతి ప్రాథమిక సహకార పరపతి కేంద్రాన్ని అభివృద్ధి చేయడమే తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు పేర్కొన్నారు. గుర్ల మండలం గూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి కేంద్రం చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన పిల్ల అప్పలనాయుడు ను ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అభివృద్ధి పరపత్ కేంద్రాల పరిపుష్టి పై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారని, వ్యవసాయ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేస్తూ, వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతుకు తలసరి ఆదాయాన్ని పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి రైతు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని సూచించారు. గూడెం వ్యవసాయ పరపతి కేంద్రానికి ఏ సౌకర్యం కావాలన్నా రైతు శ్రేయస్సుకోసం ప్రభుత్వం చేయడానికి సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వెన్ని సన్యాసినాయుడు, పార్టీ మండల అధ్యక్షులు చెనమల్లు మహేష్ మాజీ జడ్పిటిసి తిరుమల రాజు కిరణ్ కుమార్ రాజు, పార్టీ సీనియర్ నాయకులు ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి , మెరకు ముడుదాం మండలం మాజీ ఎంపీపీ తాడి సన్యాసి నాయుడు, కెల్ల పిఎసిఎస్ అధ్యక్షులు విమలారాణ, పార్టీ సీనియర్ నాయకుడు గొర్లె రామునాయుడు, కనిమేరక కృష్ణ, దాసరి శివప్రసాద్, ,మండల నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి చేతుల మీదుగా కింతాడ కష్ణమాచార్యులకు అవార్డు



**సారవకోట, ఆగస్టు 16, మేజర్ న్యూస్ :** సారవకోట మండలం చీడిపూడి గ్రామానికి చెందిన కింతాడ కృష్ణమాచార్యులు ఇత్తడి బొమ్మల తయారీలో పేరుగాంచి దేశ విదేశాలలో పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. దేవతామూర్తుల విగ్రహాలు, గుడిగంటలు, ఇత్తడి వస్తువుల తయారీలో ప్రతిభశాలిగా గుర్తింపు పొందారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో నిర్వహించిన వజ్రోత్సవాల ప్రత్యేక కార్యక్రమంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడు చేతులు మీదుగా సాలవతో సన్మానించి జ్ఞాపికను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి, శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కింతాడ కృష్ణమాచార్యులకు అభినందనలు తెలియజేశారు.

## జర్నలిస్టుల సంక్షేమం 'ఏపీయూడబ్ల్యూజే'తోనే సాధ్యం



**నరసన్నపేట, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** దేశంలోని జర్నలిస్టుల సంక్షేమం, భద్రత ఏపీయూడబ్ల్యూజే తోనే సాధ్యమని నరసన్నపేట ప్రెస్ క్లబ్, అధ్యక్షులు, టీ.వీ. చంద్రమోహన్ దేవ్ అన్నారు. ఆదివారం ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నరసన్నపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టిపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న వృద్ధాశ్రమానికి వెళ్లి, వృద్ధులకు, నరసన్నపేట పట్టణములో కాబ్లర్లకు జర్నలిస్టులు పళ్ళు పంపిణీ చేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, దేవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట ప్రెస్ క్లబ్, ప్రతినిధులు, వట్టి తాతాజీ, తండాసి కిరణ్ కుమార్, వారణాసి బుజ్జి, కమల మురళి, గోదావరి శర్మ పాల్గొన్నారు.

## ఎర్రన్న విద్యాసంకల్పం స్క్రీనింగ్ టెస్ట్‌కి విశేష స్పందన



**శ్రీకాకుళం, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ఆర్ఆర్‌బి గ్రూప్%-%డి ఉచిత కోచింగ్ కార్యక్రమం కోసం ఎర్రన్న విద్యాసంకల్పంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా శ్రీకాకుళం, పలాస, టెక్కలి కేంద్రాల్లో స్క్రీనింగ్ టెస్ట్ ఆదివారం నిర్వహించారు. ఈ పరీక్షకు సుమారు 500 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారు. ప్రతిభ కనబరిచిన మొదటి 50 మందిని ఎంపిక చేసి, వారికి ఆగస్టు 24వ తేదీ నుండి 60 రోజుల పాటు ఉచిత క్రాష్ కోర్స్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ తరగతులు శ్రీకాకుళం పాత ఎంపీ ఆఫీస్ భవాని నిలయం – కోడి రామమూర్తి స్టేడియం పక్కనలో జరగనున్నాయి. పలాసలోని పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన ఏపీ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబు రావు మాట్లాడుతూ – "ఈ అవకాశాన్ని యువత పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి. రాబోయే పోటీపరీక్షల్లో విజయాలు సాధించాలి" అని సూచించారు. ఈ పరీక్ష విజయవంతం కావడానికి సహకరించిన శ్రీకాకుళం, విద్యాధరి కళాశాల యాజమాన్య ప్రతినిధి విద్యావేత్త జామి, భీమశంకరరావు , మదర్ తెరిస్సా పాఠశాల పలాస, విశ్వ జ్యోతి జూనియర్ కాలేజ్ యాజమాన్యం, తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ ప్రతినిధులకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## గత ప్రభుత్వ నాయకులు అభివృద్ధిని గాలికి వదిలేసారు



**హీరమండలం, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** మండలం లోని మేజర్ పంచాయతీలో ఆదివారం టిడిపి పట్టణ అధ్యక్షుడు డాక్టర్ పోతురాజు శ్రీధర్ మరియు వారి బృందం ఆధ్వర్యంలో వీధి వీధికి తిరిగి కాలువలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని సమస్యలు చూస్తుంటే గత ప్రభుత్వ నాయకులు 5 సంవత్సరాలు అభివృద్ధిని గాలికి వదిలేసిందని మండిపడ్డారు.

## ప్రధాన రహదారే వ్యాపార కేంద్రం..!



- రోడ్డెక్కిన వ్యాపారం- బాధ్యత మరిచిన అధికారం .
- రోడ్డుకు ప్రతిరోజు అద్దె చెల్లిస్తున్నాం .
- ట్రాఫిక్ సమస్యతో మాకేం పని.
- వ్యాపారుల సమాధానం..
- అధికారులూ స్పందించండి..

**నరసన్నపేట, ఆగస్టు 17, మేజర్ న్యూస్ :** నరసన్నపేట పట్టణంలో ప్రధాన రహదారి రోడ్డుకు ఇరువైపులా ఉన్న మురుగు నీటి కాలువలు దాటి వ్యాపార కార్యకలాపాల నిర్వహణకు రోడ్డు వరకు ఆక్రమించుకొని వ్యాపారులు ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే రోడ్డుపైన వ్యాపారం చేసేందుకు కొంత మొత్తం చెల్లిస్తున్నాం, ట్రాఫిక్ సమస్య అయితే మాకేంటి సంబంధం, ఇదంతా మాకు మామూలే, కాలువల దాటి వ్యాపారం చేస్తాం ఎవరు ఏం చేస్తారో చూస్తాం, అంటూ ఘాటైన సమాధానాలు వినిపిస్తున్నాయని కొంతమంది వాపోతున్నారు. గ్రామపంచాయతీ పోలీస్ అధికారులు దీనిపై దృష్టి సారించడం లేదని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పల్లిపేట జంక్షన్ మొదలుకొని, ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు రోడ్డుకిరువైపులా ఫుట్ పాత్ వ్యాపారం అధికంగా పెరిగింది. ఈ వ్యాపారుల వద్దకు కొనుగోలు చేసేందుకు ద్విచక్ర వాహనదారులు రోడ్లపైనే వాహనాలు నిలిపి రాకపోకలకు తీవ్ర అంతరాయాన్ని కలిగిస్తున్నారు. ఉదయం సాయంత్రం సమయాలలో ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉందని, ఆక్రమణలపై పంచాయతీ అధికారులు, ట్రాఫిక్ నియంత్రణపై పోలీస్ అధికారులు దృష్టి సారించాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. స్థానిక పల్లిపేట జంక్షన్, పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, కళాశాల రహదారి, ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంతాలలో రోడ్ల ఆక్రమణలు ట్రాఫిక్ అంతరాయాలు అధికంగా ఉన్నాయి. ట్రాఫిక్ నియమాలు ఉల్లంగించిన వారిని గుర్తించి అపరాధ రుసుములు విధిస్తే కొంతవరకు ట్రాఫిక్ సమస్య తీరవచ్చునని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామపంచాయతీ అధికారులు కూడా కాలువ దాటి వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిని గుర్తించి అపరాధ రుసములు విధిస్తే ఆక్రమణలో కొంతవరకు తగ్గవచ్చునని, పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు కూడా చరమగీతం పలకవచ్చునని సూచిస్తున్నారు. గ్రామపంచాయతీ పెద్దలు, పోలీస్ అధికారులు స్పందించి సమస్యను చక్కదిద్దేందుకు ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇటీవల జాతీయ రహదారి విభాగం వారు ఫ్లై ఓవర్ల కింద నిర్వహిస్తున్న ఆక్రమణలు,షాపులను సత్యవరం, మారుతి నగర్ జంక్షన్, కంబకాయ రోడ్, జమ్ము జంక్షన్ ఫ్లై ఓవర్ల వద్ద తొలగించారు. కానీ నరసన్నపేట పట్టణంలో పంచాయితీ అధికారులు ఇటువంటి చర్యలు చేపట్టడం లేదని పలువురు వాపోతున్నారు.

## నరేష్ న్యూరో కేర్ ఆస్పత్రి ప్రారంభోత్సవంలో కృష్ణ చైతన్య



**శ్రీకాకుళం, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ నరేష్ తండ్యాల శ్రీకాకుళం పట్టణం ఇలిసిపురంలో నూతనంగా ఏర్పాటుచేసిన "నరేష్ న్యూరో కేర్ హాస్పిటల్" ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య హాజరైనరు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్ జడ్పిటిసి చింతు రామారావు, రాష్ట్ర పొందర కూరకుల కార్పొరేషన్ విభాగ అద్యక్షులు రాజపు అప్పన్న,సర్పంచ్లు కనపల శేఖర్ రావు, అల్లు అసిరినాయుడు , మండల బూత్ కమిటీ అధ్యక్షులు బొబ్బాది ఈశ్వరరావు,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సతివాడ రామినాయుడు, కనపల అరవింద్ పాల్గొన్నారు.

## జిల్లా యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలి



**వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశం**

**కోటబొమ్మాళి, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** జిల్లాలో విస్తరంగా వర్షాలు కురుస్తున్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. వైద్య, రెవెన్యూ, విద్యుత్తు, పోలీసుశాఖలతో ఇతర ముఖ్య శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రధానంగా వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నందున సముద్రం అల్లకల్లోలంగా ఉన్నందున మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించారు. ఎక్కడ కూడా ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం, అవసరమున్న చోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. అవసరమైతే తప్ప ప్రజలకు బయటకు రాకుండా ఉండాలని కోరారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం పిడుగులు పడే అవకాశం ఉన్నందున అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని సూచించారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉంచామని, అత్యవసరమైన వారు సంప్రదించాలని కోరారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో ఎప్పటికప్పుడు ఫోన్లో మాట్లాడుతూ క్షేత్ర స్థాయి సమాచారం అడిగి మంత్రి తెలుసుకుంటున్నారు.

## 'గుడ్‌మార్నింగ్ సుభలయ'



**హిరమండలం ఆగస్టు 17 మేజర్ న్యూస్:** మేజర్ పంచాయతీలోని సుభలయ గ్రామంలో ఆదివారం నిర్వహించిన 'గుడ్ మార్నింగ్ సుభలయ' కార్యక్రమంలో పట్టణ తెదేపా అధ్యక్షులు డాక్టర్ పోతురాజు శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన గడపగడపకు పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్లో ఆపరేషన్, మెయింటెనెన్స్ పనులు కాంట్రాక్ట్‌కు అప్పగింత

- ఈవోఐ జారీ చేసిన స్టీల్ యాజమాన్యం
- ఆందోళనకు సిద్ధమవుతున్న సిఐటియు నాయకులు
- స్టీల్ పరిపాలన భవనం వద్ద సోమవారం ధర్నా



**విశాఖపట్నం, ఆగస్టు 17, రీజనల్‌బ్యూరో:** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను కేంద్రం మరింత వేగవంతం చేస్తున్నట్టుగా తెలుస్తోంది. విశాఖ స్టీల్ ప్లాంట్ లోని అన్ని విభాగాలలో ఆపరేషన్, మెయింటెనెన్స్ ను కాంట్రాక్టుకు అప్పగిస్తూ స్టీల్ యాజమాన్యం ఈవోఐ జారీ చేసింది. ఈ విషయాన్ని స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్, స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ లోని అన్ని విభాగాలలో ఆపరేషన్ సహా మెయింటినెన్స్ అంతటిని కాంట్రాక్ట్ కు అప్పగించే విధంగా ఈ ఓ ఐ విడుదల చేసిందని, దీనిని స్టీల్ సిఐటియు ఎంప్లాయిస్ యూనియన్ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని చెప్పారు. తక్షణమే ఈఓఐని ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కాపాడుతామని వాగ్దానం చేసిన టిడిపి, జనసేన ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి దొడ్డిదారిన విశాఖ స్టీల్ ప్లాంట్ లోని కీలక విభాగాలను ప్రైవేటు వారికి అప్పగిస్తోందని అది నేడు ప్రత్యక్షంగా నిరూపితమైందని వారు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేసి విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష వైయస్సార్ పార్టీ తనకేమీ పట్టనట్టుగా వ్యవహరించకుండా అధికార పార్టీతో కలిసి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని వారు అభ్యర్థించారు. రాష్ట్రంలోని మిగిలిన రాజకీయ పార్టీలన్నీ ఏకోన్ముఖంగా విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడడానికి తమ వంతు ప్రయత్నాలను కొనసాగించాలని వారు కోరారు. మొత్తం కార్మిక వర్గాన్ని తొలగించి ప్రైవేటు వ్యక్తులతో విశాఖ స్టీల్ ప్లాంట్ ను నడపాలనే కుట్రని కార్మిక వర్గం గ్రహించి ఎదుర్కోవడానికి ముందుకు రావాలని స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆంధ్రుల ఆత్మగౌరవంగా ఉన్న విశాఖ ఉక్కు ను కాపాడుకునేందుకు నిర్వాసితులు, రాష్ట్ర ప్రజానీకం మరొకసారి ముందుకు రావాలని వారు కోరారు. ఈ అంశాన్ని వ్యతిరేకిస్తూ స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 8 గంటలకు ఉక్కు ప్రధాన పరిపాలన భవనం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామని అయోధ్యరాం తెలియజేశారు.

# లోతట్టు ప్రాంతాలు జలమయం




**విశాఖపట్నం, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** నగరంలోని కుండపోతగా కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. విశాఖ పాత నగరంలోని పూర్ణ మార్కెట్, జ్ఞానపురం, టౌన్ కొత్త రోడ్, సి హార్స్ జంక్షన్, వెలంపేట తదితర లోతట్టు ప్రాంతాలు వర్షం నీరుతో చెరువులను తలపించాయి. పలు ఇళ్లల్లో దుకాణాల్లో నీరు చేరి వస్తువులు పాడైపోయాయి. వర్షము నీరు అధికంగా చేరడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మరోవైపు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో మురుగునీరు సైతం పొంగి పొర్లి ఇళ్లల్లోకి చేరింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ లోతట్టు ప్రాంతాలను పర్యటించారు. సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో 24 గంటలు కూటమి పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎటువంటి ఇబ్బంది వచ్చిన ఏ సమయంలోనైనా తనకు ఫోన్లో సంప్రదించాలని చెప్పారు.

(మొదటి పేజీ తరువాయి)

# ఉన్న సీటే ముద్దు.!

ససేమిరా అంటున్నారు. ఏళ్ల తరబడి విధులు నిర్వర్తిస్తూ.. అందులో లోటు పాట్లు, ఇతర విషయాలపై పూర్తి పట్టుసాధించి శాసిస్తున్నారు. ఉన్నతాధికారుల్ని సైతం ఏమార్చుతూ అవకతవకలకు పాల్పడుతున్నారు. ఎటు వైపు నుంచి కార్పొరేషన్‌కు ఆదాయం వస్తుంది, దాన్ని తమ జేబులకు ఎలా పంపించుకోవాలన్న అంశమే వీరి ప్రధాన వృత్తిగా మలచుకుంటున్నారు. మెకానికల్‌లో, నీటి సరఫరాలో అదే హోదాలో కొనసాగుతూ కాంట్రాక్టల విషయంలో చక్రం తిప్పుతున్నారు. దీర్ఘకాలంగా కార్పొరేషన్‌లో పనిచేస్తున్న పబ్లిక్‌వర్క్సులోని ఓ ఇంజినీర్ ఆ విభాగంలో ఉన్న లొసుగుల్ని క్యాష్ చేసుకుంటున్నారు. టెండర్ల విషయంలో ఉన్నతాధికారుల్ని సైతం తప్పుదారి పట్టించి.. తాము చెప్పిందే వేదమన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.

## పదోన్నతులు వదులుకుంటూ..?

ఎవరైనా ఉద్యోగికి పదోన్నతి వస్తే ఎగిరి గంతేస్తారు. ప్రమోషన్ వచ్చిన చోటికి ఆగమేఘాల మీద వెళ్లిపోయేందుకు ప్రయత్నిస్తారు. కానీ.. కార్పొరేషన్‌లో పనిచేసే ఉద్యోగులు మాత్రం ప్రమోషన్ వచ్చినా పట్టించుకోరు. దాన్ని వదులుకొని జీవీఎంసీలోనే కొనసాగేందుకు లాబీయింగ్ చేస్తూ ప్రమోషన్‌ను సైతం రద్దు చేసుకుంటున్నారు. ప్రధాన కార్యాలయంలో ఒక అధికారికి ప్రమోషన్ వచ్చింది. వేరే ప్రాంతానికి బదిలీపై వెళ్లాల్సి ఉంది. కానీ.. అనారోగ్యం కారణాల సాకుతో ప్రమోషన్‌ను రద్దు చేయించుకొని కార్పొరేషన్‌లోనే కొనసాగుతున్న సంఘటనలు ఉన్నాయి. ఇంజినీర్‌కు బదిలీ అయితే.. ట్రాన్స్‌ఫర్ అయిన ప్రాంతానికి వెళ్లిన నెలరోజుల్లోనే తిరిగి ఇక్కడ పోస్టింగ్ సంపాదించుకుంటూ అదే కుర్చీకి అతుక్కుపోతున్నారు. ఈ తరహాలో ఐదుగురు ఇంజినీర్లు.. ట్రాన్స్‌ఫర్‌పై ఇలా వెళ్లి అలా తిరిగి వచ్చేశారు.

ఇలా కార్పొరేషన్‌లో ఎటు చూసినా.. తిష్టవేసిన అధికారులే ఇష్టారాజ్యంగా పనిచేస్తూ.. నిజాయితీగా పనిచేస్తున్న వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా వచ్చిన కమిషనర్ అయినా.. ఏళ్ల తరబడి తిష్టవేసిన ఉద్యోగుల జోన్లలో మార్పులు చేర్పులు చేపడతారని అంతా భావిస్తున్నారు.

# మత్స్యకారులు వేటకు వెళ్లొద్దు

- వాయుగుండం ప్రభావం
- నేడు, రేపు భారీ వర్షాలు

**విశాఖపట్నం, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఉత్తరాంధ్ర,దక్షిణ ఒడిశా తీరాలకు ఆనుకుని ఉన్న పశ్చిమమధ్య,వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ తదుపరి రేపు వాయుగుండంగా బలపడే అవకాశం ఉందన్నారు. ఎల్లుండి మధ్యాహ్నానికి దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీరాలను దాటే అవకాశం ఉందని వెల్లడించారు. తీరం వెంబడి గంటకు 40-50కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. బుధవారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని సూచించారు. అల్పపీడనం ప్రభావంతో రాబోయే రెండు రోజులు కోస్తాలో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు, అలాగే రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే ప్రభావం చూపే జిల్లాల అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు ప్రఖర్ జైన్ వెల్లడించారు. భారీవర్షాలు, బలమైన గాలులు నేపథ్యంలో ప్రజలు చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించారు. అప్రమత్తంగా ఉండాలన్నారు. కృష్ణానది వరద ప్రకాశం బ్యారేజి వద్ద ఆదివారం సాయంత్రం 5 గంటల నాటికి ఇన్, ఔట్ ఫ్లో 2.87 లక్షల క్యూసెక్కులు ఉందని వర్షాల నేపథ్యంలో రేపు మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి వరకు చేరుకునే అవకాశం ఉందన్నారు. గోదావరి వరద ధవళేశ్వరం వద్ద 4.07లక్షల క్యూసెక్కులు ఉందన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ నదులు, పొంగిపొర్లే వాగులు,కాలువలు దాటే ప్రయత్నం చేయరాదన్నారు.లోతట్టు ప్రాంతప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రానున్న రెండు రోజులు వాతావరణం క్రింది విధంగా ఉండనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు. శ్రీకాకుళం,విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం,అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. చెదురుమదురుగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు. ఆదివారం సాయంత్రం 5 గంటల నాటికి విశాఖ జిల్లా కాపులుప్పాడలో 144మిమీ, పరదేశీపాలెంలో 129మిమీ, మధురవాడలో 122మిమీ, ఆనందపురంలో 114మిమీ, శ్రీకాకుళం జిల్లా హరిపురంలో 113.5 మిమీ, విశాఖ జిల్లా శ్రీరామ్ నగర్ మరియు పెందుర్తిలో 111మిమీ చొప్పున అధిక వర్షపాతం నమోదైందన్నారు.

# చిన గదిలిలో వినాయకుని పందిరి రాట

**ఆరిలోవ, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** చినగదిలి, నేతాజీ నగర్ , లలితా దేవి ఆలయం వద్ద మహావీర్ యూత్ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుంచి జరగనున్న శ్రీ వరసిద్ధి వినాయకుని నవరాత్రి పూజ మహోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేయనున్న 21 అడుగుల భారీ గణనాధుని ఉత్సవాలకు ఆదివారం ఉదయం ఉడుపు రాట పూజ మహోత్సవం అంగరంగవైభవంగా నిర్వహించడం జరిగింది. ఈనెల 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు ఉత్సవాలు భారీ ఎత్తుగా నిర్వహిస్తునట్టు ఆర్గనైజర్ పోతిన భరత్ తెలిపారు. కార్యక్రమం లో రాయన సాయి, కొండల గణేష్, మౌర్య, సంతోష్, నవీన్, ఎల్లజీ, వివేక్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రిగెడ్డలో వ్యర్థాలను నిరంతరం వెలికి తీయండి

**జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** విశాఖ నగరంలో విపరీతంగా వర్షాలు కురుస్తున్న సందర్భంగా ఎర్రిగెడ్డ లో వ్యర్థాలు ఎక్కువగా చేరుతాయని వెంటనే వాటిని తొలగించేలా నిరంతరం వెలికితేత పనులు చేపట్టాలని , నగరంలో వర్షాల కారణంగా ఏర్పడుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జీవీఎంసీ అధికారులకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. ఆదివారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో గల సిటీ ఆపరేషన్స్ సెంటర్ ను , అలాగే ఎర్రిగెడ్డ లో వ్యర్థాలను వెలికి తీసే పనులను స్వయంగా పరిశీలించారు. విశాఖ నగరంలో నిరంతరం కురుస్తున్న వర్షాలు కారణంగా కొండవాలు ,లోతట్టు ,మురికివాడ ప్రాంతాల్లో , పలు కాలనీలలో ఏర్పడుతున్న సమస్యలపై ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల సిటీ ఆపరేషన్స్ సెంటర్ నందు స్వయంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలపై నిర్వాహకులను ఆరా తీశారు. వర్షాల కారణంగా 41 ప్రజా ఫిర్యాదులు సిటీ ఆపరేషన్ సెంటర్ కి అందగా వాటిని సంబంధిత జోనల్ అధికారులకు సమాచారం అందించామని, ఇప్పటికే 37 ఫిర్యాదుల యొక్క సమస్యలను పరిష్కరించడం జరిగిందని , అందులో ముఖ్యంగా పలుచోట్ల చెట్లు విరిగిపడినవి, కాలువల్లో అడ్డంకులు ఏర్పడి నీరు నిలువ ఉన్నవి, భూగర్భ మురుగు నీటి కాలువ పొంగి పొర్లినవి, తదితర సమస్యలు పై ఫిర్యాదులు ఉన్నాయన్నారు. నిరంతరం ప్రజా ఫిర్యాదులను గమనిస్తూ సంబంధిత అధికారులకు సమాచారం అందించి వెంటనే సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని, అలాగే అందరు జోనల్ కమిషనర్లు, అధికారులు, ఉద్యోగులు వర్షాలు కారణంగా చేపట్టవలసిన విధులపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం జోన్- 5 లో గల 41 వార్డులో నున్న ఎర్రిగెడ్డ లో వర్షాలకు అధికంగా వస్తున్న వ్యర్థాలను ఎక్స్ 200 ,ఎక్స్70, జెసిబి యంత్రాలతో వెలికి తీస్తున్న పనులను స్వయంగా పరిశీలించారు.ఎర్రిగెడ్డ లో ఉన్న మూడు స్క్రీన్ ల పనితీరును పరిశీలించి స్క్రీన్ల మధ్య ఎక్కువగా ఖాళీలు ఉన్నందున వాటి మధ్య ఎం.ఎస్. స్క్రీన్ లను ఏర్పాటు చేయాలని, యంత్రాల పనివేళలను అడిగి తెలుసుకుని వర్షాల కారణంగా అధికంగా వ్యర్థాలు వస్తాయని అందుకు సిద్ధంగా సంబంధిత సిబ్బంది, యంత్రాలు నిరంతరం విధులు నిర్వహించాలని పర్యవేక్షక ఇంజనీర్ సంపత్ కుమార్ కు ఆదేశించారు. నిరంతరం వ్యర్థాలను వెలికి తీసే యంత్రాలు, సిబ్బంది నిర్విరామంగా విధులు నిర్వహిస్తున్నారని , వెలికి తీసిన వ్యర్థాలను ఏ రోజుకు ఆ రోజు 5 టిప్పర్ల ద్వారా తరలించే ప్రక్రియ నిత్యం జరుగుతుందని, వర్షాలు కారణంగా చెట్లు కొమ్మలు, దుంగలు, అధిక సంఖ్యలో వస్త్రాలు గెడ్డ లోనికి వస్తున్నాయని తదితర వ్యర్థాలను అడ్డంకులు లేకుండా వెంటనే వెలికి తీసే చర్యలు చేపడుతున్నామని కమిషనర్ కు ఉప కార్యనిర్వాహక ఇంజనీరు భరణి కుమార్ కమిషనర్ కు తెలిపారు. ఎర్రిగెడ్డ పొంగిపొర్లకుండా వ్యర్థాలను వెలికితీతకు ఏర్పాటుచేసిన మూడు స్క్రీన్లు సక్రమంగా పని చేసేలా గుత్తేదారునకు ఆదేశాలు జారీ చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ కు కమిషనర్ ఆదేశించారు. వర్షాలు కారణంగా అన్ని ప్రాంతాల్లో ఏర్పడుతున్న సమస్యలపై స్పందించి ఇప్పటికే అధికారులు అన్ని ప్రదేశాల్లో పర్యవేక్షిస్తూ సమస్యలు పరిష్కార దిశగా చర్యలు చేపట్టడం జరుగుతున్నదని కమిషనర్ తెలిపారు. పలు ప్రాంతాల్లో ఏర్పడిన సమస్యలపై సిటీ ఆపరేషన్స్ సెంటర్ ద్వారా ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై వెంటనే పరిష్కార మార్గాలకు చర్యలు చేపట్టాలని అన్ని జోనల్ అధికారులకు ఆదేశించడం జరిగిందని కమిషనర్ ఈ సందర్భంగా తెలిపారు. జీవీఎంసీ యంత్రాంగం ప్రజలకు అందించే సేవలలో నిమగ్నమైఉందని,ముఖ్యంగా లోతట్టు ,కొండవాలు, మురికివాడాల ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురి కావద్దని కమిషనర్ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీర్ పద్మావతి,అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, ఎమినిటీస్ కార్యదర్శి గౌతమ్, గుత్తేదారు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వర్షాల పట్ల ప్రజలు

# అప్రమత్తంగా ఉండాలి: పల్లా



**విశాఖపట్నం, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా వాతావరణ శాఖ భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించిన నేపథ్యంలో, రాష్ట్ర తెలుగుదేశం అధ్యక్షులు, గాజువాక శాసనసభ సభ్యులు పల్లా శ్రీనివాసరావు గారు అధికార యంత్రాంగంపై పలు దిశానిర్దేశాలు జారీ చేశారు. "కొండవాలు, లోతట్టు ప్రాంతాలు, సముద్రతీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. జీవీఎంసీ సిబ్బంది, ఏపీ ఈపీడీసీఎల్ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి. ఎటువంటి కారణం చెప్పకుండా ప్రతి ప్రాంతంలో సకాలంలో స్పందించాలి." గంగవరం, యారాడ, దిబ్బపాలెం పరిసర ప్రాంత ప్రజలు చేపల వేటకు వెళ్లకుండా ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని, సముద్రం పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నందున, చేపల వేటకు వెళ్లవద్దని గాజువాక ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు. వర్షాల తీవ్రత పెరిగితే కలెక్టరేట్, రెవెన్యూ, పోలీస్, వైద్య, మున్సిపల్ శాఖలు సక్రమంగా సమన్వయం చేసుకుని పనిచేయాలని ఆదేశించారు. కంట్రోల్ రూములు ఇప్పటికే ఏర్పాటు చేసినట్టు, ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినపుడు ప్రజలు వెంటనే సంబంధిత నంబర్లకు సంప్రదించాలని సూచిస్తూ వైద్య సేవలు కోసం 108, అగ్నిమాపక సేవల కోసం 101, పోలీస్ కంట్రోల్ రూమ్ కోసం 100, విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 నంబర్లకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి శ్రేణులు ప్రజల పక్షాన నిలబడి సహాయక చర్యల్లో పాలుపంచుకోవాలి. అధికారులు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు" అని రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాసరావు గారు స్పష్టం చేశారు.

# భక్తిశ్రద్ధలతోశ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**సారవకోట, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** సారవకోట మండలం సత్రం గ్రామంలో శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలలో భాగంగా శనివారం నుండి పది రోజులుగా హిందూ జ్ఞాన వేదిక ప్రబోధ సేవ సమితి సత్రం శాఖ ఆధ్వర్యంలో గుండా చంద్రమ్మ భర్త కీర్తిశేషులు నిలయ కుమారులు గుండా జనార్దన్ రావు ఉపాధ్యాయులు లక్ష్మీ కుమారి ఉపాధ్యాయులు దంపతులు చే ఈ వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి శ్రీకృష్ణ జన్మాష్టమి శు భసందర్భంగా శుక్రవారం గోమాతకు ప్రత్యేక పూజలు గణపతి పూజ పుణ్యాహ వచనం కార్యక్రమాలు నిర్వహించారు ఈనెల 25వ తేదీన భారీఅన్నసంతర్పణ తీర్థప్రసాదాలు పంపిణీ చేయబడును పలువురు పలు ప్రదేశాల నుండిభక్తులు మరియు పలు ప్రదేశాల నుండి ప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొననున్నారు ఈ కార్యక్రమాలు సత్రం శాఖ ద్వారా తమిళనాడు కర్ణాటక ఒరిస్సా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ జపాన్ అమెరికా దేశాలలో నిర్వహిస్తున్నారని నిర్వాహకులైన గుండా జనార్దన్ రావు లక్ష్మీ కుమారి దంపతులు తెలియజేశారు ఇక్కడ ప్రతి ఏడాది ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు పురోహితులు చే శాస్త్రోక్తంగా రోజుకో విధమైనప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు ఈ పూజల్లో నిర్వాహకులు దంపతులు కుమారులు గుండా బ్రహ్మనాయుడు కుమార్తె చాందిని ధర్మాన తాతయ్య అప్పన్న భాస్కరరావువులు భక్తులు అనేకమంది పాల్గొంటున్నారు.

# వర్షాలకు ప్రజలు ఆందోళన చెందవద్దు

**జీవీఎంసీ యంత్రాంగం సిద్ధం: మేయర్ పీలా**



**విశాఖపట్నం, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** విశాఖలో కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఆందోళన చెందవద్దని, భారీ వర్షాలు, వరదలు, గాలివానలు, వడగళ్ల వాన వంటి సహజ విపత్తులను సమర్థంగా ఎదుర్కొనేందుకు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ తక్షణ చర్యలు చేపట్టేందుకు సంసిద్ధంగా ఉందని విశాఖపట్నం మేయర్ పీలా శ్రీనివాసరావు పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ వివరిస్తూ భారత వాతావరణ శాఖ – అమరావతి వాతావరణ కేంద్రం సమాచారం మేరకు రాష్ట్రంలో వర్షాలు అధికంగా కురుస్తున్నాయని, విశాఖ నగరంలో కూడా భారీ వర్షాలు కురుస్తున్నందున ఇప్పటికే జీవీఎంసీ అప్రమత్తంతో ముందస్తుగా ప్రత్యేక చర్యలను చేపట్టిందన్నారు. కొండవాలు, లోతట్టు, మురికివాడ ప్రాంతాల ప్రజలకు రక్షణ కల్పించే దిశగా శిథిలావస్థలోనున్న భవనాలను గుర్తించి నగరంలో గల పటిష్టమైన సామాజిక భవనాలు, పాఠశాల భవనాలను అత్యవసర ఆశ్రయాలుగా సిద్ధం చేయడం జరిగిందని , జీవీఎంసీ అధికారులు ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఏర్పడిన సమస్యలను పరిష్కరిస్తున్నారని, నగరంలో డ్రైనేజీ లైన్లు, మేన్ హోల్స్ , అధికంగా నీరు పారే ప్రదేశాలను గుర్తించి నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవడమైనదని ,త్రాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా ,వర్షాల కారణంగా దెబ్బతిన్న వీధి దీపాలను వెంటనే మరమ్మతు చేయడం , కూలిన, విరిగిపడిన చెట్లను వెంటనే తొలగించేలా చర్యలు చేపట్టడమైనదని మేయర్ తెలిపారు..అగ్ని ప్రమాదాలు సంభవించినట్లయితే ప్రజల రక్షణ దిశగా జీవీఎంసీ రీజినల్ అగ్నిమాపక అధికారి తగు చర్యలు చేపడుతున్నారని,అత్యవసర పరిస్థితుల్లో స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం తో అవసరమగు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించడమైనదని మేయర్ తెలిపారు. అలాగే వర్షాలు కారణంగా అప్రమత్తంగా ఉండేందుకు జీవీఎంసీ వాహనాలను, జనరేటర్ లను, చెట్లను తొలగించే యంత్రాలను, జెసిబిలను, ట్రక్కులను, ఇంధనాలను , సమాచార రేడియో హ్యాండ్ సెట్ లను, తదితర అవసరమగు పరికరాలను సిద్ధం చేయాలని, అలాగే జోనల్, సచివాలయ పరిధిలో గల అధికారులను, ఉద్యోగులను, సిబ్బందిని రక్షణ చర్యలు దిశగా సిద్ధంగా ఉండాలని జీవీఎంసీ అధికారులకు, ఇంజనీర్లకు, జోనల్ కమిషనర్లకు జీవీఎంసీ కమిషనర్ ఇప్పటికే ఆదేశాలు జారీ జారీ చేశారని తెలిపారు. అత్యవసర సహాయ కేంద్రంగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో గల సిటీ ఆపరేషన్స్ సెంటర్ నందు జీవీఎంసీ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనదని ప్రజలు ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే జీవీఎంసీ కంట్రోల్ రూమ్ లో గల టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0009 కు ప్రజలు సమాచారం తెలిపి సంప్రదించాలని, అలాగే జోనల్ కార్యాలయాల్లో కూడా సంప్రదించవచ్చునని ,జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు,సిబ్బంది సమన్వయంతో ప్రజలకు తక్షణ సహాయం అందిస్తారని ప్రజలకు పత్రికా ప్రకటన ద్వారా మేయర్ తెలిపారు.

# నేడు జీవీఎంసీలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం



**విశాఖపట్నం, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. కావున, నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు, హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.




## గ్రంథాలయంలో విద్యార్థులకు ఆటల పోటీలు

గ్రంథాలయ నిర్వాహకులు మధుసూదనరావు




**గరుగుబిల్లి, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు ఆదివారం చదవడం మాకిష్టం కార్య క్రమంను నిర్వహించారు.ఈసంద ర్భంగా చదవడం మాకిష్టం కార్య క్రమంతో పాటు విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు.అనంత రం శాఖా గ్రంథాలయం నిర్వాహ కులు నల్ల మధుసూదనరావు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో విద్యార్థులకు ఉపయోగపడే పలురకాల పుస్తకాలు ఉన్నాయని వీటిని చదువుకోవాలని కోరారు. పోటీ పరీక్షలకు ఉపయోగ పడే పుస్త కాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గ్రంథాలయములో జిల్లాగ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వహిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించడంతో పాటు విద్యా ర్థులకు ఆటలపోటీలు తోపాటు చదువుపై ఆసక్తి కలిగించేలా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిం దన్నారు.ప్రస్తుతంనిర్వహించిన చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొ న్నారని గ్రంథాలయం నిర్వాహకులు మధుసూదనరావు తెలిపారు. అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంకా నీటి ముంపులోనే వరినాట్లు

- పరిశీలన చేయని మండల వ్యవసాయ శాఖ అధికారులు
- దేసూరి గెడ్డ సమస్యను జిల్లా కలెక్టర్‌కు తెలియజేయనున్న రైతులు
- రావుపల్లి సర్పంచ్ బొంతాడ మహేష్ వెల్లడి
- ప్రభుత్వం అన్నదాతలను ఆదుకోవాలి






**గరుగుబిల్లి, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు దేసూరి గెడ్డ వరద ఉధృతికి నీటి ముంపులో ఉన్న వరి నాట్లును పరిశీలించి తగు సూచనలు, సలహాలను అందజేయాల్సిన వ్యవసాయ అధికారులు పరిశీలన చేయకపోవడం పట్ల రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దేసూరిగెడ్డ వరద ఉధృతికి ఎంత మేర పంట పొలాలు నీటి ముంపులో ఉన్నాయో అనే విషయమును మండల వ్యవసాయ శాఖ అధికారు లు ప్రాథమిక అంచనాను తయారు చేసి జిల్లా వ్యవసాయ శాఖ అధికా రులకు పంపించాల్సి ఉంది.అయితే వరుస సెలవులు కావడంతో నీటి ముంపులో ఉన్న వరి నాట్లును పరిశీ లించి ఉన్నతా ధికారులకు నివేదిక అంద జేయాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు తమకు ఏమీ పట్టనట్లు ఉన్నారని రైతులు తెలిపారు.ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి పండిస్తున్న పంటలకు వరదలు వచ్చే సమయం లో పంటలుపై తీసుకోవలసిన జాగ్ర త్తల గురించి తెలియ జేయాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు కనీ సం పరిశీలన చేయకుండా నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారని రైతులు అంటున్నారు.తుఫాను సమయంలో భారీ వర్షాలు కురిసి పంటలకు నష్టం జరిగే సమయంలో సెలవు దినాల్లో నైనా విధులకు హాజరై ఇక్కడ జరిగి నటువంటి నష్టాలు గురించి ప్రాథ మిక అంచనాను తయారుచేసి ఉన్నతాధికారులకు నివేదికను అందజేయాల్సి ఉంది.వ్యవసాయ శాఖ అధికారులు నీటి ముంపులో ఉన్న వరి నాట్లును పరిశీలించ నప్పుడు ఉన్నతాధికారులకు ఇంకేమి నివేదిక ఇస్తారని రైతులు అంటున్నారు.రావుపల్లి గ్రామంలోని దేసూరి గెడ్డ వరద ఉధృతికి ఇటీవల ఉభాలు చేపట్టిన వరి నాట్లు నీటి ముంపునకు గురవ్వడంతో రైతులు తీవ్ర నష్టముకు గురైన విషయమును సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లనున్నామని గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) తెలిపారు.అదేవిధంగా దేసూరి గెడ్డ వరద ఉధృతికి గడిచిన రెండు రోజుల క్రితం నీటి ముంపు నకు గురైన వరి నాట్లు ఆదివారం నాటికి ఇంకా నీటి ముంపులోనే ఉన్నాయని రైతులు తెలియజేశారు. దేసూరిగెడ్డ వరద ఉధృతికి దాదా పు 400 ఎకరాల మేర వరి ఎదలతో పాటు ఇటీ వల ఉభాలు చేపట్టిన పంట పొలాలు నీటి ముంపులో ఉండడంతో ఎందుకు పనికిరాకుండా కుళ్ళి పోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి పంటలు నీటి ముంపులో ఉండడంతో ఏం చేయాలో అర్థం కావడం లేదని, నీటి ముంపులో ఉన్న వరి పంటలు పాడైతే మరల కొత్తగా వేసేందుకు వరి విత్తనాలు లేవని పేర్కొంటున్నా రు.దీంతో ఏం చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నామని పలువురు రైతులు అంటున్నారు.నీటి ముంపు లో రెండు మూడు రోజులు ఉంటే వరి ఉభాలు ఎందుకు మరి పనికి రావని పేర్కొంటున్నారు.ఇదిలా ఉండగా దేసూరి గెడ్డ అభివృద్ధి పనులు చేపట్టాలని పలుమార్లు అధికారులకు తెలియ జేసినప్పటికీ పట్టించు కోకపోవడంతో నీటి ఉధృ తి సమయంలో ఇబ్బందులు ఎదుర వుతున్నాయని గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) తెలిపారు.గెడ్డకు ఇరు వైపులా తుప్పలు , డొంకలు ఎక్కు వగా ఉన్న కారణంగా నీరు ప్రవహిం చేందుకు ఇబ్బందులు ఎదురవు తుండడంతో పంట పొలాల్లో నీరు నిల్వ ఉంటుందని సర్పంచ్ మహేష్ పేర్కొన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకుని దేసూరి గెడ్డ అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.

# మండల ఉపాధి హామీ ఇంచార్జ్ ఏపివోగా తేజేశ్వరరావు

- ఎంపీడీవో జి పైడితల్లి వెల్లడి
- ప్రస్తుత ఏపీవో గౌరీనాథ్‌కు పాలకొండ బదిలీ
- ఏపీవోను రిలీవ్ చేసిన ఎంపీడీవో పైడితల్లి



**గరుగుబిల్లి, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మండ ల ఇంచార్జ్ ఏపీవోగా డి తేజేశ్వర రావును నియమిస్తూ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి ఉత్తర్వులు జారీ చేశారు. ఇంత వరకు పనిచేసిన మండల ఉపాధి హామీ పథకం ఏపీఓ మండల గౌరీనాథ్ కు పాలకొండ మండలం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవోగా ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ప్రస్తుతం పని చేస్తున్న మండల ఉపాధి హామీ పథ కం ఏపీవో గౌరీనాథ్ కు పాలకొండ మండలం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో గా ఉన్న తాధికారులు బదిలీ చేయడంతో మండల ఉపాధి హామీ పథకంలో ఈసిగా పనిచేస్తున్న డి తేజేశ్వర రావును ఇంచార్జ్ ఏపీవోగా నియ మించామని మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు.అయితే మండలానికి జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు నియమించిన ఉపాధి హామీ పథకం ఏపీఓ బాధ్యతలు స్వీకరించేంతవరకు ఈసి తేజేశ్వర రావు ఏపీఓగా బాధ్యతలు నిర్వ హించనున్నారని ఎంపీడీవో పైడితల్లి పేర్కొన్నారు.



## మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా మెగా రక్తదాన శిబిరం

### మెగా డాన్స్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్



**శ్రీకాకుళం , ఆగస్టు 17, మేజర్ న్యూస్:** రక్తదాతలే ప్రాణదాతలు ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు స్వచ్ఛంధంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి . ప్రముఖ సినినటుడు ,కేంద్ర మాజీ మంత్రి చిరంజీవి జన్మదినం సందర్భంగా.... అఖిల భారత చిరంజీవి యువత పిలుపు మేరకు నిర్వహిస్తున్న మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజు ఆదివారం శ్రీకాకుళంలోని శ్రీకాకుళం న్యూ బ్లడ్ బ్యాంక్ రక్తనిధి సహకారంతో టౌన్ హాల్ రోడ్లో గల శ్రీ ఫంక్షన్ హాల్లో మెగా రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెండ్ తైక్వాండో శ్రీను ఆద్వర్యంలో , లి జిల్లాలోని మెగా ఫ్యామిలీ అభిమానులంతా కలిసి ఈ మెగా రక్తదాన శిభిరంలో పాల్గోని స్వచ్ఛంధంగా రక్తదానం చేసారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన .ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ చిరంజీవి గారి స్ఫూర్తితో మరిన్ని రక్తదాన శిబిరాలు నిర్వహించాలని, రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని కోరారు. రక్తదానం చేయడం వల్ల ఎటువంటి ఇబ్బంది ఉండదని మరింత ఉత్సాహంగా జీవించవచ్చున్నారు. రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించేందుకు కృషి చేయాలని కోరారు. శ్రీకాకుళం జిల్లాలో పెద్ద ఎత్తున రక్తం కొరత ఉందని రక్తనిధి నిర్వాహకులు చెబుతున్నారని ఈ నేపధ్యంలో యువజనులు, మహిళలు అన్ని వర్గాల వారు ముందుకురావాలన్నారు.చిరంజీవి అభిమానులు స్వచ్ఛంధంగా రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తుండడం అభినందనీయమన్నారు.రక్తదానం చేసిన ప్రతిఒక్కరికి ఆయన అభినందనలు తెలిపారు..... అలాగే జిల్లాస్థాయి మెగా డాన్స్ పోటీలను కూడా ఆయన ప్రారంభించారు.... అనంతరం రక్త దాతలకు పతకాలు , సర్టిఫికెట్లను అందజేశారు. తైక్వాండో శ్రీను మాట్లాడుతూ అఖిల భారత చిరంజీవి యూవత పిలుపు మేరకు ప్రతి ఏడాది మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవం సందర్భంగా వారోత్సవాలు ఘనం గా నిర్వహిస్తామన్నారు. ఆందులో భాగంగా రెండవ రెండవరోజు మెగా ఫ్యామిలీ అభిమానుల తో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని ఇప్పటికే జిల్లాలో చిరంజీవి అభిమాన సంఘాం అనేక సేవా కార్యక్రమాలు చేపడతున్నాయని ఆయన అన్నారు. మెగా ఫ్యామిలీ అభిమానులు వారి అభిమాన హీరో జన్మదిన వేడుకకు సమాజ సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రముఖ సంఘ సేవకులు గురుగుపల్లి లోకనాథం మాటలు ఆడుతూ.. . చిరంజీవి కుటుంబం మీద ఉన్న అభిమానంతో.గత మూడు దశాబ్దాలుగా మెగాస్టార్ చిరంజీవి ఇచ్చిన స్ఫూర్తితో విరివిగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని ఇదే స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు జిల్లాలో నిర్వహిస్తామని చెప్పి ఆయన తెలిపారు. ఈ ఈ సందర్భంగా... రక్తదాన, సేవా కార్యక్రమాలు చేస్తున్న మెగా అభిమానులను ఎమ్మెల్యే గుండు శంకర్ సన్మానం చేశారు .. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం న్యూ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ మణి కంత, న్యూట్రిషన్ కోచ్ నాగరాజు, చిరంజీవి యువత ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి వైశ్యరాజు మోహన్తో, పాటు మెగా ఫ్యామిలీ లీడర్స్ తైక్వాండో నవీన్, జోగిపాటి వంశీ, పెట్యల చంటి, శిర రాజు, గొర్ల కిరణ్, అబ్బాస్, కిరణ్ రెడ్డి, విజయ్, కెల్లా గిరి , సంతు, విజయ్, మణి కంత, గణేష్,తేజ, అవినాష్, అఖిల్, సంపత్, తదితరులు పాల్గొన్నారు

## గౌరీ పరమేశ్వరుల ఆలయంలో జిల్లా స్థాయి భజన పోటీలు

### ప్రతి ఒక్కరూ హిందుత్వాన్ని పెంచుకుంటూ దేవాలయాల్లో కార్యక్రమాలు చేయాలి: ఆలయ ధర్మకర్త ఎల్లపు వెంకట్రావు



**అచ్యుతాపురం, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం మోసయ్యపేట గ్రామంలో వెలిసియున్న శ్రీ శ్రీ శ్రీ గౌరీ పరమేశ్వరుల ఆలయంలో ఆగస్టు 17 ఆదివారం ఉదయం 9 గంటల నుండి ఓం భారత శక్తి పీఠం వ్యవస్థాపకులు గురూజీ భారతనంద మహారాజా పర్యవేక్షణలో గౌరీ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి భజన పోటీలు ప్రారంభించారు. ఇయ్యక పోటీలను గౌరీ పరమేశ్వరుల సేవా సంఘం చైర్మన్, ఆలయ ధర్మకర్త ఎల్లపు వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించ బడ్డాయి. ఈ పోటీల్లో జిల్లా నుంచి సుమారుగా 26 టీములు పాల్గొన్నాయి ఈ పోటీలు రాత్రి వరకు జరుగుతాయని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన టీం వారికి ప్రథమ బహుమతి 31116 రెండవ బహుమతి 21116 మూడవ బహుమతి 11116 న్యాయ నిర్ణాతలు నిర్ణయం మేరకే విజేతలను ఎంపిక అందజేయడం జరుగుతుందని ఆలే కమిటీ ఆలయ ధర్మకర్త ఎల్లపు వెంకట రావు మరియు కమిటీ సభ్యులు తెలియజేశారు.

## గంగాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న పిల్లా రమాకుమారి



**మునగపాక, ఆగస్టు 18, మేజర్ న్యూస్:** మండలంలో మూలపేట గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ గంగాలమ్మ అమ్మవారిని యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్, విశాఖ డైరీ డైరెక్టర్ పిల్లా రమా కుమారి ఆదివారం దర్శించుకున్నారు ఆలయ నిర్మాణ కమిటీ వారు రమాకుమారి ని ఘనంగా సత్కరించారు, గతంలో అమ్మవారి గుడి నిర్మాణంలో విశాఖ డైరీ నుంచి 3 లక్షల రూపాయలు అమ్మవారి గుడి పెయింటింగ్ నిమిత్తం విరాళంగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ బిసెట్టి గంగ అప్పలనాయుడు, జీవో రమణ, పాల సంఘం మాజీ అధ్యక్షులు సరగడం నాగేశ్వరరావు. కాంగ్రేగుల నాగేశ్వరరావు గ్రామ పెద్దలు ఎల్లపు రాజేశ్వరరావు బిశెట్టి నాగేశ్వరరావు ఎల్లపు నాగేశ్వరరావు ఆడారి సత్యనారాయణ, బి శెట్టి అప్పలస్వామి నాయుడు ( గొల్ల)బి శెట్టి వీరు నాయుడు బొడ్డెడ ఆదికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరాపల్లిలో మొక్కలు నాటిన పాత్రికేయులు



**దేవరాపల్లి, ఆగస్టు 17, మేజర్ న్యూస్ :** దేవరాపల్లిలో ఏపీయూ డబ్ల్యూజె 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల కేంద్రం దేవరాపల్లిలోని పాత ఎంపీడీవో కార్యాలయం, పి.హెచ్.సి సమీపంలో స్థానిక పత్రికా విలేకరులు పలు రకాల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చోడవరం ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి కాటపల్లి అప్పారావు, కార్యవర్గ సభ్యులు పచ్చిపులుచు గున్నయ్య శెట్టి (నానాజీ) పాత్రికేయులు రొప్పల రాజు, వనం శ్రీను, తెరపల్లి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం, అంబేద్కర్ కమిటీ ఎన్నిక



**మునగపాక, ఆగస్టు 18, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక లో నూతనంగా నిర్మించిన రామాలయం కమిటీ, మరియు గ్రామ అంబేద్కర్ సంఘం కమిటీ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, సర్పంచ్ దిమ్మల అప్పారావు, డొక్కా నాగభూషణం, కోనపల్లి రామ మోహన్ రావు, పిల్లి అప్పారావు, దిమ్మల నూకరాజు ల సమక్షంలో ప్రెసిడెంట్ దిమ్మల శివ గణేష్,వైస్ ప్రెసిడెంట్ చడబిడకల మురళీకృష్ణ, కార్యదర్శి తట్టా అశోక్ కుమార్, జాయింట్ సెక్రెటరీ కొత్తపల్లి అనిల్ కుమార్, క్యాషియర్ మైలపల్లి నారాయణ, ను ఎన్నుకున్నారు,

## పుట్టపర్తిలో శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో ఇంటిగ్రేటెడ్ వికలాంగులు ఆశ్రమ పాఠశాల విద్యార్థిలు



**అచ్యుతాపురం, ఆగస్టు 17 మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా పుట్టపర్తిలో కృష్ణాజన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉక్కునగరం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఇంటిగ్రేటెడ్ వికలాగుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి రమణ , కృష్ణాకుమారి సారధ్యం వహించారు. మానస, దేవిక, రేష్మా, కనకమహాలక్ష్మి, స్మయిత, ప్రణంకులు ప్రత్యేక నృత్య ప్రదర్శనలు చేసి భక్తులను అలరించారు. సుమారు 25,000 మంది సాయి భక్తులు ఈ వేడుకలకు హాజరై భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఆశ్రమ పాఠశాల వ్యవస్థాపకులు పి ఎస్ టి పట్నాయక్ విద్యార్థుల ప్రతిభను అభినందించారు.

## పాడి రైతులందరూ అప్రమత్తంగా ఉండాలి



**సబ్బవరం మేజర్ సూర్య ఆగస్టు 17:** భారీ వర్షాల నేపధ్యంలో పాడి రైతులు పశువుల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సబ్బవరం ఏరియా పశు వైద్య శాల ఇంచార్జి సహాయ సంచాలకులు డా. చిట్టి నాయుడు తెలిపారు. ఈరోజు అరిపాక పంచాయతీ పరిధిలో చిన యాత పాలెం గ్రామం లోని పాడి రైతులనుద్దేశించి ఈ విధంగా తెలిపారు. 1. పశువులను కొట్టాలలో తాళ్ళతో గట్టిగా కట్టరాదు. 2. పాడుబడ్డ పశువుల శాలలో పశువులను ఉంచరాదు. 3. నీరు ఎక్కువగా ఉండే గుంటలు, చెరువులు, జలాశయాలు వద్దకు పశువులు, గొర్రెలు మరియు మేకలను పంపరాదు. 4. పశువులను కరెంటు స్థంభాలకు దూరంగా ఉంచాలి. 5. లోతట్టు ప్రాంతాలలో ఉండే పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ళను ఎత్తైన ప్రదేశాలకు తరలించాలి. 6. గొర్రెలు మరియు మేకల మందలను బయటకు తోలరాదు. 7. లోతట్టు ప్రాంతాలలో ఉండే పాడి రైతులు మీ గ్రామంలో %ఎ=ా%, పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ దృష్టికి ఇబ్బంది కలిగినచో తెలియజేయాలి. 8. ఏదైనా పశువులు, గొర్రెలు, మేకలు మరియు కోళ్ళు తుఫాను సమయంలో మరణించినట్లైతే 24 గంటలలో దగ్గర్లోని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ లేదా దగ్గర్లోని పశువైద్య శాల సిబ్బందికి తెలియజేయాలి. 9. గెడ్డలు, చెరువులు పక్కన ఉన్న వారు పశువులను నీరు ఉన్న వద్దకు ఎట్టి పరిస్థితి లోను విప్పరాదు. భారీ వర్షాలు నేపథ్యంలో మండలం లోని పశు వైద్య సిబ్బంది తో అత్యవసర సేవలకు 3 బృందాలు ఏర్పాటు చేయడమైనది. డా. చిట్టి నాయుడు ఇంచార్జి సహాయ సంచాలకులుఏరియా పశు వైద్య శాల సబ్బవరం.

## అంగనవాడి పోస్ట్ అవకతవకలపై 34 రోజులు రిలే నిరాహార దీక్ష

### ఇప్పటికీ న్యాయం గెలిచింది అంటున్నా ఎస్సీ కాలనీ మహిళలు



**అచ్యుతాపురం, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** అంగన్వాడీ పోస్ట్ కోసం 34 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న దళిత మహిళమంత్రి సునీత నీ ఎట్టకేలకు ఎలమంచిలి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులుజనపరెడ్డి శీను బైలపూడిరామదాసు కర్రెడ్లప్రకాష్ తిమ్మరాజుపేట గ్రామ సర్పంచ్ శరగడం భాగ్యలక్ష్మి శివ బాపు నాయుడు టిడిపి మండలం కమిటీ మెంబ రూ. రిలే నిరాహార దీక్ష శిబిరం వద్దకు వచ్చి మంత్రి సునీతకు గవర్నమెంట్ పోస్ట్ విస్తానని మా తరఫునుంచి ఇది ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గారి భరోసా. అని రెండు నెలల లోగా మీకీ పోస్టును ఏర్పాటు చేస్తామని మంత్రి సునీత కు భరోసా ఇచ్చి మంత్రి సునీతకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు ఈ కార్యక్రమంలో రేవిడి కృష్ణ దిమ్మల జగ్గారావు రేవిడి జానీ మైలపల్లి శ్రీను కారు చంద్రరావు రేవిడి శ్రీను కోరాకుల కుమారు షేక్ ఇస్మాయిల్. పోల్నాట్ రాము పోలినాటినాగేశ్వరరావు పాల్గొన్నారు

## దేవరాపల్లి విస్తారంగా కురుస్తున్న వానలు





- పెరుగుతున్న రైవాడ నీటిమట్టం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ అధికారులు హెచ్చరిక

**దేవరాపల్లి, ఆగస్టు 17, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో అల్పపీడన ప్రభావం కొనసాగుతుంది. ఈ ప్రభావంతో మండల వ్యాప్తంగా వానలు దంచి కొడుతున్నాయి. అనకాపల్లి జిల్లాకు రెడ్ అలర్ట్ ప్రకటించిన కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ అధికారులు గ్రామాలలో హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి ఎడతెరిపి లేకుండా వానలో కురుస్తున్నాయి. దీంతో వాగులు పొంగు పొర్లుతున్నాయి. చెరువుల్లో నీటి నిల్వలు భారీగా పెరుగుతున్నాయి. రైవాడ జలాశయానికి వరద నీరు పోటెత్తుతుంది. ప్రస్తుతం జలాశయం నీటిమట్టం 111.80 మీటర్ల వద్ద నమోదు అయింది. భారీ వర్షాలు కారణంగా దేవరాపల్లిలో ఆదివారం జరిగే వారపు సంత వెలవెలపోయింది.

## తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిన జగతా శ్రీనివాస్



**పాయకరావుపేట, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** విశాఖ విచ్చేసిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ఏఐసీసీ సభ్యులు,మాజీ పీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గిడుగు రుద్రరాజును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జగతా శ్రీనివాస్ తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కుని శాలువాతో ఘనంగా సత్కరించారు.

## రావికమతం తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**రావికమతం. ఆగస్టు 17, మేజర్ న్యూస్:** అల్పపీడనం కారణంగా విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల నష్టాన్ని నివారించేందుకు తహసీల్దార్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తాసిల్దార్ అంబేద్కర్ ఆదివారం తెలిపారు. ఈనెల 19 వరకు భారీ వర్షాలు కృస్తాయిని వాతావరణ కేంద్రం సూచించిన మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 24 గంటలు డ్యూటీలో ఉండే విధంగా సిబ్బందిని నియమించమని చెప్పారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం ఎనిమిది గంట వరకు 4.2 మిల్లీ మీటర్ల వర్షపాతం ఇక్కడ నమోదయిందన్నారు. ఆదివారం ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు 76.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని ఆయన వివరించారు. మండలంలో చెట్లు కూలి రాకపోకలకు ఇబ్బందులు కలగడం, చెరువులు వాగులు, గెడ్డలు గట్లు తెగిన యెడల కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 8934294438 కు సమాచారం తెలియజేయాలని ఆయనకోరారు.

## స్వగ్రామంలో ఘనస్వాగతం



**జలుమూరు, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** భారతదేశ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా న్యూఢిల్లీలో రాష్ట్రపతి భవన్లో నామినేషన్ వేసి స్వగ్రామం జన్మస్థలమైన దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగం గ్రామానికి చేరుకున్న నాయుడుగారి రాజశేఖర్ ను పలువురు గ్రామస్తులు అర్చకులు స్వాగతం పలకడం జరిగింది .అర్చకులు మోహన్ కోటేశ్వరరావు, గ్రామ పురోహితులు భూషణ్ శర్మ, సుమన్ శర్మ పూర్ణ కలశంతో సోమేశ్వర ఆలయం దగ్గర స్వాగతం పలకగా వార్డు మెంబర్స్ పైడి రమణ ఎండ సింహాచలం, ఎక్స్ వైస్ ప్రెసిడెంట్ కర్ణ వీరుడు, ఎంపీటీసీలు హరి ప్రసాద్ అభినందించారు. తదుపరి మా దైవం స్వామి శ్రీముఖలింగేశ్వర స్వామిని దర్శించుకోవడం జరిగింది.

## డాక్టర్ ప్రశాంతికు హోం మంత్రి అనితచే ఉత్తమ అవార్డు



**నర్సీపట్నం ఆగస్టు 17 మేజర్ న్యూస్:** అనకాపల్లి జిల్లాలో డాక్టర్ గా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు ఎనలేని సేవలు అందించి నాయకులు అధికారులు మన్ననలు పొందిన. డాక్టర్ ప్రశాంతి .ప్రస్తుతం అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో డిపిఎంఓ జిల్లా కోఆర్డినేటర్ గా పనిచేస్తున్నారు. డాక్టరు చేసిన సేవలు ఉత్తమ పనితీరు కనబర్చినందుకు గాను స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని ఉత్తమ అధికారిగా గుర్తింపు పొంది హెూం మత్రి అనిత చే ఉత్తమ అవార్డును పొందారు కార్యక్రమంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ , జాయింట్ కలెక్టర్ జాహ్నవి, జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా పాల్గొన్నారు. ఈ సందర్భంగా. డాక్టర్ ప్రశాంతిని నాయకులు అధికారులు శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు

## తహశీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**దేవరాపల్లి, ఆగస్టు 17 మేజర్ న్యూస్ :** తుఫాను ప్రభావం నేపథ్యంలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహించే పరిస్థితులు ఎదురవుతాయని అధికారులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో దేవరాపల్లి తహశీల్దారు పి.లక్ష్మిదేవి ఆదివారం మాట్లాడుతూ ప్రజల సహాయం సమాచారం కోసం తహశీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూం ఫోన్ నంబర్ 08934-294458ను ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు నదీ ప్రవాహ ప్రాంతాలకు వెళ్ళకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితులలో మాత్రమే ఇంటి నుండి బయటకు రావాలని సూచించారు.

## ఓటు చోరీ పై నోరు విప్పరా..

### కాంగ్రెస్ ఇంచార్జ్ మామిడి సత్యనారాయణ సూటి ప్రశ్న..



**జలుమూరు ఆగస్టు 17 మేజర్ న్యూస్ :** మండలంలోని చల్లవానిపేట జంక్షన్ వద్ద నరసన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మామిడి సత్యనారాయణ శనివారం ఇక్కడ ఓటు చోరీ గురించి మీరు నోరు విప్పలేరా అనే విషయంపై మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ప్రభుత్వ వ్యవస్థలు పటిష్టంగా పని చేసి ప్రజలకు వివక్షలేని పాలన అందించాలని,ఓటు చోరీ పైన మన ప్రతిపక్ష నాయకులు,కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ గారు చేస్తున్న నిరంతర పోరాటానికి మద్దతు తెలపకుండా %ఎంతీ% కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు రాహుల్ గాంధీ గారు తెలుగు దేశం పార్టీ తో హాట్ లైన్ పెట్టుకొని ఆంధ్రా ప్రదేశ్ లో జరిగిన ఓటు చోరీ గూర్చి రాహుల్ మాట్లాడడం లేదనడం చాలా విడ్డూరంగా ఉంది,ఇక్కడి ఓటు చోరీ గూర్చి మీరు నోరు విప్పలేరా లేదా మీరు బీజేపీ తో పెట్టుకున్న రహస్య ఒప్పందం బయట పడుతుందని భయమా అని నరసన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మామిడి సత్యనారాయణ మీడియా తో మాట్లాడుతూ అన్నారు .

## భారీ వర్షాల కారణంగా విద్యుత్ లేక అంధకారములో నర్సీపట్నం





**నర్సీపట్నం, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** నర్సీపట్నం లో ఆదివారం మధ్యానం నుండీ భారీ వర్షం పడడంతో అనేక చోట్ల చెట్లు, విరిగిపడ్డాయి. లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయు . భారీ వర్షం కారణంగా విద్యుత్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీ వర్షాము కారణంగా ఎక్కడకక్కడ మురికి కాలువలు నుండి నీరు రోడ్డుపై ప్రవహించడం జరిగింది. ఆకస్మికంగా కురిసిన వర్షం తో నర్సీపట్నం ను అతలాకుతలం అయ్యింది . రహదారుల పక్కన పలు చెట్లు వేరుల తోసహా కూలిపోయాయి. కొన్నిచోట్ల చెట్లు రహదారులపై పడిపోవడంతో. చింతపల్లి రోడ్లో పడిపోయిన భారీ వృక్షాల కారణంగా వాహన రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాలు అయిన శారదానగర్ బలిఘట్టం. పెద్ద బొడ్డుపల్లి ప్రశాంతినగర్ వర్షపు నీటితో జలమయమయ్యాయి. శారద నగర్ లో . కార్లు నీట మునిగాయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం ఉధృతికి అనేక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా కు అంతరాయమైంది. చీకటిలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొన్నిచోట్ల తీగలు తెగిపడి రహదారిపై పడి ఉండటంతో ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నట్టు అధికారులు తెలిపారు. రాత్రికి విద్యుత్ సరఫరా పునరుద్దించారు.

## కొత్తమ్మతల్లి ఆలయ రాజగోపురం, అనివెట్టి మండపం ప్రారంభం



**కోటబొమ్మాళి, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** స్థానిక కొత్తమ్మతల్లి ఆలయం ప్రాంగణంలో రూ. 50లక్షల వ్యయంతో నిర్మించిన రాజగోపురం, అలాగే రూ. 75లక్షలతో నిర్మించిన అనివెట్టి మండపంను రాష్ట్ర వ్యవసాయాశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు ఆలయ కార్యనిర్వహణాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ, ఆలయ పురోహితులు సుసరాపు గణపతి శర్మలు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల టిడిపి నాయకులు బోయిన గోవిందరాజులు, బోయిన రమేష్, కర్రి అప్పారావు, పూజారి శైలజ, ఎస్. శ్రీనివాస్, కల్లి నాగయ్యరెడ్డి, లక్ష్మణరెడ్డి ముఖ్య అతిధిలుగా హాజరు అయి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## డా.లయన్ తెప్పలకు విశ్వసాహితీ కళా వేదిక పురస్కారం



**పలాస, ఆగష్టు 17, మేజర్ న్యూస్:** స్థానిక జన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ లయన్ తెప్పల కృష్ణ మూర్తి కి విశ్వసాహితీ కళా వేదిక పురస్కారం లభించింది.ఆదివారం విజయవాడ గవర్నర్ పేట ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో విశ్వ సాహితీ కళావేదిక ప్రారంభ జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో పలాస కు చెందిన ప్రముఖ రచయిత,జన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ డా.తెప్పల కృష్ణ మూర్తి పాల్గొని 'విశ్వాసం'అంటూ కవితా గానం చేసి ప్రశంసలు పొందారు.ఈ కార్యక్రమం లో కృష్ణమూర్తి ని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కొల్లి రమావతి,ముఖ్య అతిథులు డా.జి.వి.పూర్ణ చంద్,డా.గజల్ శ్రీనివాస్ తదితరులు చేతుల మీదుగా దుశ్శాలువ,ప్రశంశా పత్రంమ్జిపిక తో సన్మానం చేశారు.ఈ సందర్భంగా కృష్ణ మూర్తి ని పలువురు అభిమానులు అభినందనలు తెలిపారు.

## అనకాపల్లి ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, బాలింతలకు పళ్ళు, రొట్టెలు పంపిణీ

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనకాపల్లి పట్టణ సీఐ విజయ్ కుమార్



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** ఏపీయూడబ్ల్యూజే (ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్) 69వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అనకాపల్లి ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, బాలింతలకు పళ్ళు రొట్టెలు పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. అనకాపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ టీవీ విజయకుమార్, డాక్టర్ కవిత పాల్గొని గర్భిణీలకు రోగులకు పళ్ళు, రొట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నిరంతరం ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా ఉన్న జర్నలిస్టులు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరిన్ని భవిష్యత్తులో ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సేవలో తాము కూడా మమేకం అయ్యేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తమ వంతు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తామెప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మళ్ల భాస్కరరావు, భీమరశెట్టి గణేష్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు చాగంటి సర్వా రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మద్దాల రాంబాబు, జిల్లా అధ్యక్షుడు పెంటకోట జోగినాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లపు వెంకట రమణాజీ, జర్నలిస్టులు బొద్దపు కిరణ్, జనార్ధన్, శ్రీను, ఎం. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ కేశినేనిని కలిసిన పలాస ఎమ్మెల్యే శిరీష



**పలాస, ఆగష్టు 17, మేజర్ న్యూస్:** పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదివారం విజయవాడ గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్ లో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ను గౌరవ పూర్వకంగా కలిసారు.ఆంధ్ర క్రికెటర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఎంపీకి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే గౌతు శిరీషను ఎంపీ కేశినేని శాలువాతో సత్కరించి, కొండపల్లి బొమ్మను బహుకరించారు.

## దళిత మహిళా ఉద్యోగిని వేధించడం సరి కాదు

### వైయస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్



**ఆమదాలవలస, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** పొందూరు మండలంలో కేజీబీవీ పాఠశాలలో ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న దళిత మహిళ ఉద్యోగినిపై ఎమ్మెల్యే ప్రవర్తించిన తీరు దారుణమని వైయస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆమదాలవలస వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో దళిత సంఘ నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని పొందూరు మండలం లోలుగు కేజీబీవీ పాఠశాల పనిచేసిన ప్రిన్సిపాల్ బి సౌమ్య పై ఎమ్మెల్యే ప్రవర్తించిన తీరు సభ్య సమాజం సిగ్గుపడేలా ఉందని దయ్యబట్టారు. సమయపాలన లేని సమీక్షలతో ఆమెను మానసికంగా కృంగదీశారని ఆరోపించారు. ఆమెను హింసించడమే కాకుండా బదిలీ వేటు ప్రక్రియ అధికారులతో చేయించారని విమర్శించారు. ఆమెపై విధుల్లో బాధ్యతారాహిత్యం ఉంటే అధికారులు చర్యలు తీసుకోవాలే తప్ప ,ఇలాంటి నీతిమాలిన చర్యలు తీసుకోవడం ఎమ్మెల్యేకి తగదని హితవు పలికారు. ఇప్పటికైనా ఆమెకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆమె వెనుక వైఎస్ఆర్సిపి ఉంటుందని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టిలో ఈ సమస్యను పెడుతున్నామని హెచ్చరించారు.దళితులను అణగదొక్కాలని స్థానిక నాయకులు చూస్తున్నారని ఎద్దేవ చేశారు. పరిస్థితులు ఇలా కొనసాగితే ఎమ్మెల్యేకి తగిన గుణపాఠం దళితులే చెబుతారని హెచ్చరించారు. వైసిపి దళిత సంఘాల నాయకులు ముంజేటి కృష్ణ, పెయ్యల లక్ష్మణరావు, నీలాపు ముకుందరావు, ఎజ్జల గురుమూర్తి, జాన్, రామచంద్రరావు, ముద్దాడ ఈశ్వరరావులు మాట్లాడుతూ ప్రిన్సిపల్ సౌమ్య పై ఎమ్మెల్యే వైఖరిని ఖండించారు. ఆమెకు దళిత సంఘాలు నిరంతరం వెన్నుదన్నుగా ఉంటాయన్నారు. మొదట నుంచి దళితులను అణిచివేతకు టిడిపి గురిచేస్తుందని వారన్నారు.అక్రమాలు చేసిన అధికారులపై శాఖాపరమైన విచారణ జరిపించాలి గాని వేధింపులకు గురి చేయడంపై దళిత సంఘాల అగ్రనేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డేపల్లి రమేష్కుమార్, దుంపల శ్యామలరావు, చిన్నారావు, రామకృష్ణ పాల్గొన్నారు.

## పాత్రికేయ విలువలు పెంచిన చరిత్ర శ్రీకాకుళానిది





**పాతపట్నం, ఆగస్టు17, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 69వ వ్యవస్థాపక దినోత్సవం శ్రీకాకుళం ఎన్జీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ముందుగా దుప్పల కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు, సామ్నా చిన్న పత్రికల రాష్ట్ర అధ్యక్షుడు నల్లి ధర్మారావు మట్లాడుతూ భారతదేశ జర్నలిస్టుల పితామహులు మానికొండ చలపతిరావు జ్ఞాపకార్థం ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. శ్రీకాకుళం లో ఎంతోమంది పేరు ప్రఖ్యాతలు కలిగిన కవులకు, జర్నలిస్ట్ లకు ఉద్యమకారులకు నిలయం కావటం మన అదృష్టమని అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రజా సంబంధాల అధికారి చెన్నకేశవరావు, అంబేద్కర్ యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య హనుమంతు లజపతిరాయ్ రెడ్ క్రాస్ సంస్థ శ్రీకాకుళం చైర్ పర్సన్ జగన్ మోహన్ రావు, డీకే ట్రస్ట్ కార్యదర్శి దుప్పుల రవీంద్రబాబు అవార్డు కమిటీ మెంబర్లు సురేష్ బాబు వడ్డేపల్లి మోహన్ రావు వాకర్స్ క్లబ్ గవర్నర్ గేదెల ఇందిరా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో జర్నలిస్టులదే ప్రధాన పాత్ర అని జర్నలిస్టులకు అనేక వత్తిళు, బెదిరింపులు నిత్యకృతంగా మారాయన్నారు. వార్త రాయడానికి అవసరమైన ఆధారాలను ప్రతి జర్నలిస్టు మిత్రుడు సేకరించుకున్న తర్వాతే కథనాన్ని ప్రచురించాలన్నారు. లేకపోతే లేనిపోని న్యాయపరమైన చిక్కుల్లో ఇరుక్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. నేటి సమాజంలో నిజమైన వార్తను సమాజం దృష్టికి తీసుకెళ్లడం అంత తేలికైన పని కాదన్నారు. యాజమాన్యాల వైఖరి కూడా అందుకు ఓ కారణమని పేర్కొన్నారు. నిష్పక్షపాతంగా వార్తలు ప్రచురించినప్పటికీ పాఠకులు పూర్తిగా విశ్వాసంలోకి తీసుకొనే పరిస్థితి లేదన్నారు. ఈ పరిస్థితుల్లో జర్నలిజం వృత్తి ఓ సవాలుగా మారిందన్నారు.విలువలతో కూడిన జర్నలిజాన్నీ పలువురు జర్నలిస్టులు నేటికీ పాటిస్తున్నారని.పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య హనుమంతు లజపతిరాయ్ అన్నారు. ఆదివారం ఉదయం శ్రీకాకుళం ఎన్జీవో సమావేశం మందిరంలో, ఏపీయూడబ్ల్యూజే 69వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా, డీకే స్మారక అవార్డుకు ఎన్నికైన జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్యంలో ప్రత్యేకంగా చిన్న పత్రికల పాత్ర ఎక్కువగా ఉందని అన్నారు.ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా ప్రభావం ఎంత తీవ్రంగా ఉన్నా, అచ్చు వేసే పత్రికల ప్రభావం చరిత్రలో నిలిచిపో తుందని అన్నారు శ్రీకాకుళం జిల్లాలో గొప్ప పాత్రికేయులు జన్మించారని చెబుతూ, దివంగత మానుకొండ చలపతిరావు నుంచి దుప్పల కృష్ణమూర్తి వరకు, జర్నలిజం విలువలను పెంచిన చరిత్ర శ్రీకాకుళానికి ఉందని, అలాగే శ్రీకాకుళం చరిత్రను భౌగోళిక అంశాలను క్షుణ్ణంగా తెలపగల వ్యక్తి ద్రవిడ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఏ.ఎస్.చలం, శ్రీకాకుళం లో మొదటి చిన్న పత్రిక మహెూదయ వ్యవస్థాపకుడు తిమ్మరాజు వెంకట శివరామ్,వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామూర్తి పంతులు మన జిల్లా వారే కావటం చాలా గర్వించ దగ్గ విషయమని తెలియచేశారు. దుప్పల కృష్ణ మూర్తి డికే అనే పేరుతో ఉత్తమ జర్నలిస్టులకు అవార్డులు ఇచ్చే సంస్కృతిని ఆయన తనయుడు రవీంద్రబాబు కొనసాగించడం పట్ల పలువురు వక్తలు అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో చిన్న పత్రికలలో పనిచేస్తున్న విలేకరులను ప్రోత్సహించడం గొప్ప విషయం అని, దివంగత సంచలన పాత్రికేయుడు సమాచారం పత్రిక సంపాదకుడు కీ" శే" శృంగారం ప్రసాద్ పేరిట జనదీపిక సంపాదకుడు చిన్నారావుకు అవార్డు ఇవ్వడం వల్ల, ప్రసాద్ కృషిని గుర్తు చేసుకోవడమే అన్నారు. ఇదే కార్యక్రమం లో, సాక్షి శ్రీకాకుళం బ్యూరో చీఫ్ కందుల శివశంకర్ కు డీకే అవార్డు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడ బ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, నూత నంగా ఎన్నికైన బెండి నరసింహారావు ను ప్రత్యేకంగా సత్కరించారు. రాష్ట్ర కౌన్సిలరు గా ఎన్నికైన కొంచాడ రవిశంకర్, గుడిమెట్ల శ్రీనివాస్, ఇటీవల ప్రజాశక్తి అవార్డు పొందిన మెలియాపుట్టి విలేకరి గేదెల మాధవరావు ను సత్కరించారు. కార్యక్రమం లో డీకే ట్రస్ట్ కార్యదర్శి దుప్పల రవీంద్ర బాబు,రెడ్ క్రాస్ చైర్మన్, జగన్మోహన రావు, అవార్డు కమిటీ నేతలు ఆర్ సురేష్ బాబు, బొడ్డేపల్లి మోహన్ రావు, లను సత్కరించారు, ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ గవర్నర్ గేదెల ఇందిరా ప్రసాద్ తదితరులతో పాటు జిల్లా నలుమూలల నుండి ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సభ్యులు హాజరయ్యారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**కశింకోట, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** మండలంలోని పరిధిలోని అచ్చెర్ల గ్రామం వద్ద మొదట గుర్తు తెలియని మృతదేహం ఎలేరూ కాలువలో కనిపించిందని కశింకోట సిఐ అల్లు స్వామి నాయుడు తెలిపారు.గుత తెలియని మృతదేహం కనిపించినట్టు కనిపించి అనంతరం కనిపించలేదని చెప్పారు. సిఐ అల్లు స్వామి నాయుడు, ఎస్సై పి. మణోజ్ కుమార్ సిబ్బంది కలసి పడవలు, డ్రోన్ల సహాయంతో ఏలేరు కాలువలో గాలింపుచర్యలు చేపట్టారు. గాలింపు చర్యలో భాగంగా మృతదేహం ఎలేరూ కాలువ బంగారయ్యపేట వద్దకు చేరిందన్నారు.మృతదేహం పూర్తిగా కుళ్లిపోయిందని చెప్పారు.కే.డి.పేట ప్రాంతానికి చెందిన వ్యక్తి గల్లంతయిందని అనుమానిస్తున్నామని అన్నారు.ఎట్టకేలకు బంగారయ్యపేట వద్ద మృతదేహాన్ని గుర్తించామన్నారు.అనంతరం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించి శవ పంచానామా నిర్వహించమని తెలిపారు. ఎవరైనా అదృశ్యమైన వ్యక్తి గురించి సమాచారం తెలిసిన వారు కశింకోట పోలీస్ స్టేషన్ ఫోన్: 9440796088 సంప్రదించాలని కోరారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి



**శ్రీకాకుళం,ఆగస్టు17, మేజర్ న్యూస్:** నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక జిల్లా పరిషత్ లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### భారీ వర్షాల పట్ల యంత్రాంగం అప్రమత్తం

జిల్లాలో భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం మొత్తం అలర్ట్‌లోకి వెళ్లింది. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి అవుట్‌స్టేషన్ సెలవులు మంజూరు చేయబోమని ఆయన స్పష్టం చేశారు. మండల స్థాయి, డివిజనల్ స్థాయి కంట్రోల్ రూములు తక్షణమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ సూచనల మేరకు సాగునీటి చెరువుల నీటి మట్టాలను పర్యవేక్షించాలి, నదులు-కాలువల గట్లను బలోపేతం చేయాలి. నిత్యావసర వస్తువులను నిల్వ ఉంచి, పునరావాస కేంద్రాలను శుభ్రపరిచి రెవెన్యూ శాఖకు అప్పగించాలి. రహదారులపై పడిన చెట్ల తొలగింపుకు ఆర్అండ్‌బీ శాఖ సిద్ధంగా ఉండాలి. తక్కువ ఎత్తులో ఉన్న రహదారులు, వంతెన పైనుంచి వరద నీరు ప్రవహించే కాజ్‌వేలు మూసివేయాలని రెవెన్యూ, పోలీసులకు ఆదేశాలు ఇచ్చారు. వైద్య సరఫరాలు సమృద్ధిగా ఉండాలని, గర్భిణీ స్త్రీల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేయాలని కూడా ఆయన అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. "ప్రాణ-ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలి" అని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు.

## జిల్లా ఉత్తమ జర్నలిస్ట్ మాధవరావుకు సన్మానం



**మెళియాపుట్టి, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** మెళియాపుట్టి మండల ఆంధ్రజ్యోతి విలేకరి గేదెల మాధవరావు దుప్పల కృష్ణమూర్తి ( డీకే )స్మారక అవార్డుకు ఎంపికయ్యారు.ఈయనకు ఏపీ యూడబ్ల్యూజే 69వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శ్రీకాకుళంలో ఆదివారం ఎన్జీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు ఉత్తమ జర్నలిస్ట్ మాధవరావు కు ఘనముగా సత్కరించారు.గ్రామీణ,గిరిజన ప్రాంత సమస్యలపై కథనాలు రాసిన మాధవరావును జిల్లా ఉత్తమ జర్నలిస్ట్ గా ఎంపిక చేసి డీకే స్మారక అవార్డును అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సర్ లజపతిరాయ్, నల్లి ధర్మారావు, దుప్పల రవీంద్ర, జగదీశ్వరరావు, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు

## నేడు జిల్లాలో అన్ని పాఠశాలలకు సెలవు

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**నరసన్నపేట, ఆగస్టు 17 మేజర్ న్యూస్ :** అల్పపీడనం ప్రభావంతో ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శ్రీకాకుళం జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు, సోమవారం సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. విద్యార్థుల రక్షణ, భద్రత దృష్ట్యా ముందస్తుగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు అన్ని యాజమాన్యాల పాఠశాలలకు సెలవు ప్రకటించిన్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు సంబంధిత జిల్లా అధికారుల ద్వారా ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు.

## పరవాడలో ఘనంగా ఏపీ డబ్ల్యూజేసే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పరవాడ ఆగస్టు 17 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం స్థానిక ప్రశ్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లోకేష్, కార్యదర్శి శివాజీ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు రవి, ఎండి రాజు, శ్రీనివాస్, రాము, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో అన్ని పాఠశాలలకు సెలవు

### జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 17, మేజర్ న్యూస్:**అల్పపీడనం ప్రభావంతో ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అనకాపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు సోమవారం (నేడు)సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. విద్యార్థుల రక్షణ, భద్రత దృష్ట్యా ముందస్తుగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు యాజమాన్య పాఠశాలలకు సెలవు ప్రకటించిన్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు సంబంధిత జిల్లా అధికారుల ద్వారా ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు.

## ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి

**ఎస్సై ఎం రాజేష్**



**సీతానగరం, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** పై అధికారుల ఆదేశాల మేరకు హెల్మెట్ వాడకం. రహదారి భద్రతపై వాహనదారులకు అవగాహన కార్యక్రమం ఎస్సై ఎం రాజేష్ నిర్వహించారు. ఈ మేరకు లచ్చయ్యపేట జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీలు నిర్వహించారు అనంతరం ఆయన వాహనదారులతో మాట్లాడుతూ హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి. హెల్మెట్ ధరించడం వలన మీ ప్రాణం పోకున్నా 98% కాపాడుతుందని .మన శరీరంలో ఏ భాగం పోయినా అతుకుతుంది కానీ తలకు దెబ్బలు తగిలి ప్రాణాలు పోయే పరిస్థితి రాదని కావున ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు అలాగే సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకుండా ఉండాలని ప్రతి వాహనదారుడు వాహనానికి సంబంధించిన ధ్రువ పత్రాలు తప్పనిసరిగా ఉంచుకోవాలని దానితోపాటు ఇద్దరు ఒకే వాహనంపై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా విధిగా వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనక కూర్చున్న వాళ్లు కూడా హెల్మెట్ ధరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పి ఆర్ మినిస్ట్రీరియల్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర కౌన్సిలర్‌గా అర్జున్

**నాలి అర్జునరావుకు అభినందనలు వెల్లువ**



**గరుగుబిల్లి, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ మినిస్ట్రీరి యల్ ఉద్యోగుల సంఘం ఎన్నికలలో భాగంగా మండల పరి షత్ అభివృద్ధి కార్యాల యంలో పరిపాలన అధికారిగా పనిచేస్తున్న నాలి అర్జునరావు ఏపీ పంచాయతీ రాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర కౌన్సిలర్గా ఎన్నికయ్యారు. ఈ మేరకు విజయనగరం జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో ఉమ్మడి విజయనగరం జిల్లాకు సంబంధించి ఏపీ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘ జిల్లా కార్యవర్గం ఎన్నికలను నిర్వహించారు. విజయ నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగే ఎన్నికలకు పరిశీలకులుగా విశాఖ పట్టణం పంచాయతీరాజ్ మినిస్ట్రిరి యల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్య క్షులు ఎస్ సత్తిబాబు మరియు తూర్పు గోదావరి జిల్లా ఏ పి ఎన్ జి వో జాయింట్ సెక్రటరీ ఎన్ ఎం కె జి ప్రసాద్ లు వ్యవహరించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ పంచాయ తీరాజ్ మినిస్ట్రియల్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర కౌన్సిలర్ గా ఎన్నికైన నాలి అర్జునరావుకు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఉద్యోగులు బెంకిలి శ్రీనివాసరావు, గంట రామి నాయుడు, గుంట్రెడ్డి కృష్ణ ప్రసాద్, అలజంగి శ్రీకాంత్, గంట విజయ లక్ష్మి, డాకోజు సూర్యప్రభాకర్, తది తరులు అభినందనలు తెలియజేశారు.

## ఉల్లిభద్రలో ఉపాధి పనులపై సామాజిక తనిఖీలు

**ఎస్ ఆర్ పి ఈదుబిల్లి పున్నపునాయుడు**




**గరుగుబిల్లి, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** గ్రామ పంచాయతీల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి సామాజిక తనిఖీలు విభాగం స్టేట్ రిసోర్స్ పర్సన్ ఈదుపల్లి ఈదుపల్లి పున్నపు నాయుడు ఆధ్వర్యంలో సామాజిక తనిఖీలను నిర్వహిస్తున్నారు. ఈమేరకు మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామ పంచాయతీలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పలు పనులపై సామాజిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని సామాజిక తనిఖీలు విభాగం స్టేట్ రిసోర్స్ పర్సన్ ఈదుబిల్లి పున్నపు నాయుడు వెల్లడించారు. గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన సిమెంట్ రహదా రుల నాణ్యతను పరిశీలించడంతో పాటు నిర్దేశించిన కొలతలు ప్రకారం పనులు నిర్వహించారా లేదా అనే విషయమును పరిశీలించడం జరుగు తుందన్నారు. సామాజిక తనిఖీల్లో భాగంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధు లతో చేపట్టిన చెరువుల అభివృద్ధి పనులు, మామిడి తోటల్లో నీరు నిల్వ ఉండేలా నిర్మాణం చేపట్టి న ఫారం పాండ్స్ పనులను డి ఆర్ పి లు, గ్రామస్థాయి సామాజిక కార్యకర్త లు ప్రస్తుతం గ్రామ పంచాయతీల పరిధిలో సామాజిక తనిఖీలు పూర్త యిన మేరకు ప్రజా ప్రతి నిధుల సమక్షంలో గ్రామ సభలు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు మండల పరిధిలో 18 విడతలు సామాజిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ప్రస్తుతం 19 విడత మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు సంబంధించి సామాజిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయిలో జరిగిన ఉపాధి హామీ పథకం పనుల పై సామాజిక తనిఖీ లు పూర్తయిన అనంతరం గ్రామ సభలను నిర్వహించడం జరుగు తుందన్నారు. గ్రామ పంచాయతీల్లో చేపట్టిన సామాజిక తనిఖీలుపై గ్రామ సభలు పూర్తయిన అనంతరం మండ ల పరిషత్ అభివృద్ధి కార్యాలయం లో ప్రజావేదిక కార్యక్రమంను ప్రజా ప్రతినిధులు అధికారుల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని ఎస్ ఆర్ పి పున్నపునాయుడు పేర్కొన్నారు.

**అన్నంపేట నుండి పాదయాత్రగా**

## శ్రీ కోటదుర్గ అమ్మవారి గుడికి



**పాలకొండ, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** హిందూ ధర్మం కాపాడడానికి ఒక ప్రయత్నంలో భాగంగా బూర్జ మండలం అన్నం పేట నుంచి పాలకొండ దుర్గ గుడికి పాదయాత్రతో ఆదివారం భక్తులు వచ్చారు. ప్రతినెల ఏదో ఒక దేవాలయం దర్శనం చేయడమే వాళ్ల అలవాటుగా మార్చుకున్నారు. దీనిలో భాగంగా రామ నామ సంకీర్తనలతో ఎంత దూరానైనా ప్రయాణించి దేవాలయాన్ని దర్శించుకోవడం గుడిలో కూడా రామనామ సంకీర్తనలు వినిపించాలనే ఆలోచనలతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని బూర్జ మండలం అన్నం పేట భక్తులు చెప్పడం జరిగింది.

**పాలకొండ వద్ద**

## చెక్‌పోస్ట్ ఏర్పాట్లు



**పాలకొండ, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు డ్రగ్స్, గంజాయి ఇతర నిషేధిత పదార్థాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు పాలకొండలోని గాయత్రి గుడి వద్ద అంతర్ జిల్లా చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు సీఐ ఎం చంద్రమౌళి, ఎస్సై ప్రయోగమూర్తులు తెలిపారు.

## సాగు నీటి కాలువ పైకప్పులు తెరిచారు వెయ్యడం మరిచారు..



**పాలకొండ, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** పట్టణ లో శ్రీనివాస్ నగర్ లో ఉన్న ఇరిగేషన్ కాలువ నీరు పూడికలు ఎక్కువ అవ్వడంతో శ్రీనివాస్ నగర్ లో ఉన్న కాలువల్లో పైకప్పులు తీశారు.. తర్వాత పుడ్చడం లో అధికారులు తాత్సారం వహించారు.. కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులతో తమ సొంత నిధులతో కాలవా పైకప్పులు వేసుకోగా పక్కనే ఉన్న మెయిన్ కాలవపై పలకల వెయ్యడంలో జాప్యం చూపించారు.. నిత్యం రద్దీగా ఉండే ఆ కాలవపై పలకలు వేయకపోవడంతో వృద్ధులు మహిళలు చిన్నారులు వాహన చోధకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాలనీవాసులు నాయకులను అధికారులను కలిసిన లాభం లేకపోవడంతో తీవ్ర అసహనం చెందారు. దయచేసి వీధుల్లో ఇరిగేషన్ కాలువపై పలకలు వేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వేడుకుంటున్నారు..

# ఎంతో మందికి రాజకీయ ఓనామాలు నేర్పిన 'పెనుమత్స'

**-ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సూర్యనారాయణరాజు**

**-మొయిదలో ఘనంగా సాంబశివరాజు జయంతి కార్యక్రమం**



**నెల్లిమర్ల, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి దివంగత పెనుమత్స సాంబశివరాజు ఎంతోమందికి రాజకీయ ఓనామాలు నేర్పారని, ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్ బాబు, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ సూర్యనారాయణరాజు అన్నారు. మండలంలోని మొయిద గ్రామంలో సాంబశివరాజు 92వ జయంతి కార్యక్రమాన్ని గ్రామస్తులు, ఆయన అభిమానుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివరాజు స్మృతివనంలో సమాధి వద్ద జిల్లా క్షత్రియ పరిషత్తు ప్రతినిధులు, సురేష్ బాబు, సూర్యనారాయణ రాజు, పెనుమత్స అభిమానులు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి, భారీ కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంబశివరాజు ప్రస్తుత రాజకీయనాయలకు ఆదర్శమని చెప్పారు. ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా, టీటీడీ బోర్డు మెంబరుగా, రెండు సార్లు ప్రొటెం స్పీకరుగా పనిచేసి, ప్రజలకు నిస్వార్ధమైన సేవలు అందించారన్నారు. ఎన్ని ఉన్నతి పదవులు అలంకరించినా నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉండి సేవలు అందించేవారని చెప్పారు. ఐదు దశాబ్దాల రాజకీయ జీవితంలో నీతి, నిబద్ధత, విలువలతో కూడిన రాజకీయాలు చేశారన్నారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో సాంబశివుడికి అత్యంత సాన్నిహిత్యం ఉండేదని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యుడు పెనుమత్స సంతోష్ బాబు, నెల్లిమర్ల నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ దంతులూరి గిరిబాబు, వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు, యూత్ లీడర్ హర్షవర్ధన్ రాజు, సర్పంచ్ అట్టాడ కృష్ణ, ట్రేడ్ యూనియన్ నాయకుడు ధవళ లక్ష్మణరావు, తర్లాడ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ కోటలో సూపద ఆదివారం తరగతులు



**లక్కవరపుకోట ,ఆగస్టు 17, మేజర్ న్యూస్:** లక్క వరపు కోట మండల కేంద్రం లోని సుఫద ఆశ్రమం లో అధివారం జ్ఞాన తరగతులు వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యంలోనిర్వహించడం జరిగింది ఈ తరగతులలో పాల్గొన్న విద్యార్థులకు తెలుగు బాష నేర్చుకునే విధానం అలాగే పలు నీతి కథలు ద్వారా పిల్లలు నైతికంగా ఎలా జీవించాలి తల్లి దండ్రులు గురువుల పట్ల ఎటువంటి విధేయత కలిగి ఉండాలో వివరనాత్మాకంగా శ్రీ హరి శర్మ తెలిపారు శ్లోకాలు పద్య పఠనము పై అవగాహన కలివించారు.

## గిరి రైతులకు మొక్కలు పంపిణీ



**దుంబ్రిగుడ, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని కండ్రం పంచాయతీ కొరంజిగూడ, దండగుడ , సరాయి, ఉజ్జంగి గ్రామల్లో ఆదివారం స్థానిక పంచాయతీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు, కె. హరి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క రైతుకు 700 మొక్కలు చొప్పున 99 మంది లబ్ధిదారులకు 86 ఎకరాల్లో మొక్కలను పంపించేయడం జరిగిందన్నారు. వీటిని నాటుకొని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎస్ ఆనంద్, వార్డు సభ్యుడు పి లచ్చన్న, ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్ బి కళావతి ,గిరి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఏటీఎమ్ మోడల్

**తాజా కూరగాయల పంట**




**బాడంగి, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** బాడంగి మండలం బాడంగి గ్రామంలో బొంగు గౌరీ (ట్రైనర్, ఎఫ్ఎస్) పంటపొలంలోఆదివారం ఎటిఎం ఫీల్డ్ మోడల్ అమలు చేశారు. ఈ మోడల్‌లో 0.20 సెంట్ల భూమిలో 15-20 రకాల కూరగాయ విత్తనాలు విత్తడం జరిగింది.ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేయడం వలన తాజా కూరగాయలు లభ్యమవడంతో రైతులు, వినియోగదారుల ఆరోగ్యం కాపాడబడుతుంది. అంతేకాక, ఈ విధానం ద్వారా వ్యయభారం తగ్గి, రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై సత్యనారాయణ , తెలిపారు ఈ కార్యక్రమంలో వారితో పాటు మెంటర్ సతీష్, చైతన్య, కిషోర్, ఐ సి ఆర్ పి, టి. రామలక్ష్మి (లీడ్ ఫార్మర్స్) సహా పలువురు రైతులు హాజరయ్యారు.

## రామభద్రపురంలో వర్షం

**రామభద్రపురం, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ఆదివారం నుంచి వర్షం జోరుగా కురుస్తుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఇప్పటికీ చాలా గ్రామాల్లో వరి ఉభాలు జరగకపోవడంతో ఆందోళన చెందుతున్న రైతులకు ఈ వర్షం ఎంతో ఊరటనిచ్చింది. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో చెరువులు నిండక చాలా నిరాశతో ఉన్న రైతులు ఈ వర్షం ఎంతో ఊరట కలిగించింది. దీంతో అక్కడక్కడా రైతులు తమ పొలాలు సిద్ధం చేసుకుంటున్నారు. ఆగస్టు 3వ వారం వస్తున్నప్పటికీ ఇప్పటికీ వరి ఉభాలు జరగకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న కొద్దిపాటి వర్షానికి వరి ఉభాలకు సిద్ధమవుతున్నారు. తుఫాను ప్రభావం కారణంగా అక్కడక్కడా చెదురుమదురు వర్షాలు కొంత ఉపశమనం కలిగించాయి.

## లైన్ షోయింగ్‌పై రైతులకు అవగాహన



**బాడంగి, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** మండలంలోని ముగడ యూనిట్ కు చెందిన భీమవరం గ్రామంలో రైతు వి. తిరుపతి నాయుడు పొలంలో రెండు ఎకరాల్లో లైన్ షోయింగ్ విధానాన్ని అమలు చేశారు. ఈ కార్యక్రమంలో మెంటర్ వలేటి ఉమా స్వయంగా తన ప్రాయోగిక పొలంలో దేశీ రకం కుజి పటాలియా విత్తనాలతో లైన్ షోయింగ్ ఏర్పాటు చేశారు ఆదివారం ఆమె రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో భాగంగా లైన్ షోయింగ్ వలన పంటకు తగినంత సూర్యరశ్మి అందుతుంది. దీంతో దోమపోటు, చీడపీడల ఉధృతి తగ్గి పంట ఆరోగ్యంగా పెరుగుతుంది. అదనంగా కషాయాల వాడకం ద్వారా పంట ఖర్చులు తగ్గి దిగుబడి పెరుగుతుందని ఆమె తెలిపారు.ఈ విధానం రైతులకే కాకుండా భూమి ఆరోగ్యానికి, కుటుంబ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది ఎల్1 వై. ఈశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా రైతులు, గ్రామ రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## బాడంగి గ్రంథాలయం

## విద్యార్థుల అభ్యాస కేంద్రం



**బాడంగి, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** బాడంగి గ్రంథాలయంలో "చదవడం మా కిష్టం" కార్యక్రమంలో భాగంగా ప్రతి ఆదివారం విద్యార్థులకు నీతి కథలు వినిపించడం, పుస్తక పఠనంపై ఆసక్తి పెంపొందించడం జరుగుతోంది. గ్రంథాలయాధికారి ఆర్. దుర్గాప్రసాద్ మార్గదర్శకత్వంలో విద్యార్థులు కథలు చదివి వినిపించడం తో పాటు కంప్యూటర్ బేసిక్స్ కూడా నేర్చుకుంటున్నారు.గ్రంథాలయంలో చిన్నారుల నుండి పెద్దల వరకు అవసరమైన పుస్తకాలతో పాటు, ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ప్రత్యేక గ్రంథాలు, ఆన్‌లైన్ క్లాసులు, పరీక్షల సాధనకు ఇంటర్నెట్, కంప్యూటర్ సౌకర్యం అందుబాటులో ఉన్నాయి. అదనంగా వార్తా పత్రికలు, వార, పక్ష, మాస పత్రికలు కూడా విస్తృతంగా లభ్యమవుతున్నాయి."అందరూ తమ లక్ష్యాలను చేరుకునే దిశగా బాడంగి గ్రంథాలయం తోడ్పాటు అందిస్తోంది" అని గ్రంథాలయాధికారి తెలిపారు.

## మండలంలో భారీ వర్షం



**దుంబ్రిగుడ, ఆగస్టు 17 మేజర్‌న్యూస్:** మండలంలో శనివారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. ఈ వర్షం కారణంగా మండల కేంద్రంలోని వీధి కాలువలు, రోడ్లు వర్షపు నీటితో నిండి జలమయంగా మారాయి. వ్యవసాయం సాగు చేసే రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

# మహిళలకు వరం స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం

- మాజీ జెడ్పిటిసి సభ్యులు అక్కేన జగదీశ్వరి
- స్త్రీ శక్తి పథకం మహిళలకు వరం
- మహిళలకు మరో సంక్షేమ బహుమతిగా స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం



గరుగుబిల్లి, ఆగస్టు 17, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో మహిళలకు మరో సంక్షేమ బహుమతిగా స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం అని అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం అధికార ప్రతినిధి మరియు మండల మాజీ జిల్లా ప్రాదే శిక సభ్యురాలు అక్కేన జగదీశ్వరి అన్నారు.మండల పరిధిలోని నాగూ రు గ్రామంలో ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.రాష్ట్రంలో ఎక్కడ నుంచైనా, ఎక్కడికైనా ఐదు రకాల బస్సుల్లో మహిళలు ఉచితం గా ప్రయాణించే సౌకర్యమును కూట మి ప్రభుత్వం కల్పించడం జరిగింద న్నారు.రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి మహిళలతోనే సాధ్యమని భావించి డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళల సాధికారతకు పునాది వేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుంద న్నారు.స్త్రీ శక్తి పథకం మహిళలకు వరమని ఇది కేవలం ఆర్థిక భారాన్ని తగ్గించే పథకమే కాదు,మహిళల జీవితాల్లో ఆత్మ గౌరవం నింపే పథకం అని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చి ఆంధ్రప్రదేశ్ ని దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ముందుకు సాగుతుందని ఈవిషయంలో చంద్రబాబునాయు డుకు ఎవరు సాటి రారని ఈసంద ర్భంగా జగదీశ్వరి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలంలో ఇచ్చిన మాట ప్రకారం 3 వేల రూపాయలు అవ్వ,తాతలకు పింఛన్లను నాలుగు వేలు చేశారని, మహిళలకు మూడు ఉచిత సిలిండర్లు ఇచ్చి హామీలను నిలబెట్టుకోవడం జరిగిందన్నారు. ప్రతి కుటుంబంలోనూ ఎంత మంది పిల్లలు పాఠశాలకు వెళ్తే అంతమంది కి ఇచ్చిన మాట ప్రకారం తల్లులు ఖాతాల్లో 15 వేల రూపాయలు వేసి తల్లికి వందనం పథకాన్ని అమలు చేసిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకి 20 వేల రూపాయలు ఇస్తానని ఇచ్చిన హామీని మొదటి విడతగా పిఎం కిసాన్ తో పాటు ఏడు వేల రూపాయలు ఇచ్చి రైతు పక్షపాతి అని నిరూపించుకున్నారని ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి సభ్యురాలు జగదీశ్వరి తెలిపారు. చంద్రబాబు నాయుడు ఈరోజు స్త్రీ శక్తి పథకం అమలు చేసి ఇచ్చిన మాట నిల బెట్టుకున్న ఘనత చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబున ాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ,రాష్ట్ర విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్, కురుపాం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రతీ ఒక్కరూ కాచిచల్లార్చిన నీటిని త్రాగాలి

### వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్

### సీజనల్ వ్యాధులపై అప్రమత్తం...డాక్టర్ తిరుమల ప్రసాద్

### గ్రామస్థాయి వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



గరుగుబిల్లి, ఆగస్టు 17, మేజర్‌న్యూస్: తుఫాన్ కారణంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో త్రాగునీరు కలుషిత మైనందువల్ల ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ తెలిపారు.మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.ప్రస్తుత వర్షాకాలం సీజన్ లో గ్రామ పంచాయతీల పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామ సచి వాలయాల పరిధిలోని వైద్య సిబ్బం ది అప్రమత్తంగా ఉండాలని ఇప్ప టికే తెలియజేయడం జరిగిందన్నా రు.అదే విధంగా వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ఆశించకుండా ఉండేలా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలుపై వైద్య సిబ్బంది అవగా హన కల్పించడం జరుగుతుంద న్నారు.ఈమేరకు గ్రామ స్థాయిలో గ్రామ సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది ప్రస్తు త వర్షాకాలం సీజన్ లో తీసుకోవల సిన జాగ్రత్తలపై తెలియజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తు త వర్షాకాలం సీజన్ లో డెంగ్యూ, మలేరియా, డయేరియా తదితర వ్యాధులు ప్రబలకుండా ఉండేలా ప్రతి శు క్రవారం గ్రామ పంచాయతీ ల్లో డ్రై డే ఫ్రైడే కార్యక్రమమును నిర్వహించి సీజనల్ వ్యాధులపై తీసుకోవలసిన జాగ్రత్తలపై తెలియ జేయడం జరుగుతుందని వైద్యాధి కారి డాక్టర్ తిరుమలప్రసాద్ పేర్కొన్నారు.

## శిధిలావస్థకు చేరినా

# అరకు వేలి ఘాట్ రోడ్డు



అనంతగిరి, ఆగష్టు 17, మేజర్‌న్యూస్: నిత్యం టూరిస్ట్ లతో రాద్దిగా ఉండే రోడ్డు.. ప్రమాదాలకు నిలయంగా మారాయి. అనంతగిరి మండలం దముకు సమీపంలో గల మలుపు వద్ద గతుకులు ఏర్పడి గుంతలుగా మారి ప్రయాణికులకు శాపంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారిన ప్రయాణికుల ప్రాణాలు గాలిలో కలుస్తున్న సుంకరమెట్ట సమీపం కాఫీ తోటల్లో సుంకరమెట్ట బెద్దగుడ గ్రామం సమీపంలో ఈ గుంతలు ఏర్పడ్డాయి. ఏటా మరమ్మతుల పేరుతో లక్షలాది రూపాయలు ఖర్చు జరుగుతున్న నాణ్యమైన మరమ్మతులు జరగటంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అరకు వైపు ప్రయాణం చేయాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు చిలకలగెడ్డ మొదలు కొని అరకు ఘాట్ రోడ్డు బల్లుగుడ వరకు శిధిలావస్థకు చేరిన రోడ్డు నిర్మాణం మరమ్మతులు కోరుతున్నారు.

# సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకం

- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
- ఘనంగా ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- సీనియర్ జర్నలిస్టులకు ఘనంగా సత్కారం



విజయనగరం టౌన్, ఆగస్టు 17, మేజర్‌న్యూస్: సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏపీయూడబ్ల్యూజే 68వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముఖ్యఅతిథిగా, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్, ఏటికే స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఖలీల్ బాబా విశిష్ట అతిథి లుగా హాజరయ్యారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు మహాపాత్రో అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అంబేద్కర్ తొలుత స్వర్గీయ గురజాడ అప్పారావు, సర్ సి వై చింతామణి, మానుకొండ చలపతిరావు చిత్రపటాల వద్ద జ్యోతి వెలిగించి వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ ఎన్నో ఆటుపోట్లకు ఎదుర్కొని ప్రజా సంక్షేమం కోసం, సమాజ అభివృద్ధి కోసం జర్నలిస్టులు శ్రమించడం గొప్ప విషయమని అన్నారు. జర్నలిజం వృత్తి సవాళ్లతో కూడుకున్నదని అన్నారు. సమాజంలోని మంచి చెడులను బయటకు తీయగలిగే శక్తి ఒక్క జర్నలిజానికే ఉందని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తాను సిద్ధంగా ఉన్నానని భరోసా ఇచ్చారు. నగరంలోని జర్నలిస్టుల ఆరోగ్య భీమా ప్రీమియం చెల్లించేందుకు సైతం ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ జిల్లాలో పోలీస్ విభాగానికి జర్నలిస్టుల సహకారం గొప్పదని అన్నారు. జర్నలిస్టులకు త్వరలో క్యూఆర్ కోడ్ తో కూడిన వెహికల్ పాస్ లు మంజూరు చేస్తామని ప్రకటించారు. ఏటికే స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఖలీల్ బాబా మాట్లాడుతూ ప్రాణాలకు తెగించి సైతం జర్నలిస్టు లు తమ విధులను నిర్వర్తించడం అభినందనీయమన్నారు.

పెద్దగా ఆదాయం లేనప్పటికీ జర్నలిజం వృత్తిని నమ్ముకున్న జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని రకాల ఆదుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా 30 ఏళ్ల సర్వీస్ నిండిన సుమారు 90 మంది సీనియర్ జర్నలిస్టులను, చిన్న పత్రికలు ఎడిటర్లను జిల్లా కలెక్టర్, ఎస్పీ, నా చేతుల మీదుగా ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మహాపాత్రో తోపాటు రాష్ట్ర కార్యదర్శి పి ఎస్ వి ప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎం ఎస్ ఎన్ రాజు, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు కేజే శర్మ, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పంచాది అప్పారావు, ఆరిపాక రాము, చిన్న పత్రికల సంఘం జిల్లా కార్యదర్శి సముద్రాల నాగరాజు, సీనియర్ జర్నలిస్టు కందుల వాసు తదితరులు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## చికిత్స పొందుతూ ఒకరు మృతి



**రామభద్రపురం, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీరామ్నగర్ కాలనీకి చెందిన గోర్జి రమేష్ (44) పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ వెలమల ప్రసాదరావు తెలిపారు. ఈ నెల 15వ తేదీన కడుపునొప్పి తాళలేక చినమ్మతల్లి గుడి దగ్గర పురుగు మందుతాగి ఈ మేరకు విషయం తెలుసుకున్న బంధువులు బాడంగి ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం నిమిత్తం అక్కడి నుంచి విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి 16న తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్టు ఎస్ఐ వెలమల ప్రసాదరావు తె లిపారు. భార్య కృష్ణవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కొత్తవలసను ముంచెత్తిన భారీ వర్షం



**కొత్తవలస, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఆదివారం తెల్లవారుజామునండి కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణంలోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. గడ్డలు వాగులు పొంగిపొర్లుతున్నాయి. కుమ్మరబంజరి ప్రాంతంలో రోడ్డుపై నుండి వర్షపు నీరు గడ్డను తలపించిన పొంగిపొర్లుతుంది .దీంతో బంజరి లో ఉన్న చాలా ఇళ్లల్లోకి నీరు చేరడంతో కాలనీ వాసులందరూ చాలా ఇబ్బందులు పడ్డారు. అలాగే కొత్తవలస జంక్షన్ అంతా వర్షపు నీటితో నిండుకుండలా ఎక్కడ నీరు అక్కడ నిలిచిపోవడంతో చెరువును తలపించేలా తయారైంది షాపుల్లోకి నీరు వెళ్లడంతో షాపు యజమాను ఇబ్బందులు పడ్డారు. జంక్షన్ లో ఉన్న బార్బర్ షాప్ లన్నింటిలోకి నీరు చేరడంతో నాయి బ్రాహ్మణులు చాలా ఇబ్బందులు పడ్డారు. వర్షం వస్తే చాలు షాపులన్నీ నీటిమడుగుతున్నాయని ఎవరూ కూడా దీని సమస్య పరిష్కరించడం లేదని నాయి బ్రాహ్మణులు వాపోతున్నారు. వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న తరుణంలో షాపుల్లోకి నిలివారడంతో ఎవరు రావడంలేదని దీంతో ఇబ్బందులు తప్పట్లేదు అని వారు వాపోతున్నారు. ఇక జంక్షన్ లో గల అండర్ బ్రిడ్జ్ లో పూర్తిగా నీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది వాహన శోధకులు తుమ్మికాపల్లి మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. కాళ్లు బాటలో వెళ్లేవారు నానా తంటాలు పడుతూ వెళ్ళవలసిన పరిస్థితి నెలకొంది వర్షాకాలం వస్తుందంటే చాలు అటువైపు వారి అటు వెళ్లడం చాలా కష్టతరం అవుతుంది ఎప్పటికైనా అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## ఆరిలోవలో ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు



**ఆరిలోవ, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** ఆరిలోవ ప్రాంతంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. పెదగదిలి, చినగదిలి, సంజయ్ గాంధీ కాలనీ, తోట గరువు ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కొన్నిచోట్ల ఉట్లు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు .కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా కృష్ణుడు వేషధారణలో కియాన్స్, గోపిక వేషధారణలో వర్షిని అందర్నీ ఆకట్టుకుంది.చాలా మంది చిన్నారులు గోపిక, కృష్ణుడి వేశధారణలో అలరించారు. ఈ సందర్భంగా శివారు ప్రాంతాలన్నీ సందడిగా మారాయి. స్థానిక ప్రజలు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్రాన్ని ఆధాని రాష్ట్రంగా మారుస్తున్నారు

### ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి




**బొబ్బిలి, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** ఆంధ్ర రాష్ట్రాన్ని ఆధాని రాష్ట్రంగా కూటమి ప్రభుత్వం మారుస్తుందని ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బుక్ ధనలక్ష్మి అన్నారు. స్థానిక లోకబంధు రెసిడెన్సీలో ఆదివారం ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా 4వ మహాసభ జరిగింది. ముందుగా సిఐటియు జెండాను ఆశ యూనియన్ నాయకురాలు లంక శాంతి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభలో ఆమె మాట్లాడుతూ దేశాన్ని ఆధానికి అప్పగించేందుకు మోడీ, అమిత్ షా పని చేస్తే రాష్ట్రాన్ని కూడా ఆధానికి ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తుందని విమర్శించారు. ఆశ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, మెటర్నిటీ సెలవులు 6 నెలలు ఇవ్వాలని, ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని, వయోపరిమితి పెంచాలని ఆందోళన చేస్తే కూటమి ప్రభుత్వం కొన్ని హామీలను మాత్రమే అమలు చేసేందుకు ముందుకు వచ్చిందన్నారు. ఆశ కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలపై ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు, ఎస్.గోపాలం, యుటిఎఫ్ నాయకులు కె.విజయగౌరి, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సుధారాణి, సిఐటియు నాయకులు సురేష్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు పాఠశాలలకు సెలవు

**విజయనగరం, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా సోమవారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు ఒక రోజు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ బి .ఆర్ అంబేద్కర్ తెలిపారు. ప్రస్తుతం వర్షాల కారణంగా విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందులు, ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ నిర్ణయాన్ని గమనించాలని ఆయన సూచించారు.

## బొబ్బిలిలో ఆశ కార్యకర్తలు భారీ ర్యాలీ




**బొబ్బిలి, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** ఆశ కార్యకర్తలు బొబ్బిలి పట్టణంలో ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి భారీగా ఆశ కార్యకర్తలు చేరుకున్నారు. రైల్వే జంక్షన్ నుంచి లోకబంధు రెసిడెన్సీ వరకు భారీ ర్యాలీ చేశారు. ఆశ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పర్మినెంట్ ఉద్యోగాలలో ఆశ కార్యకర్తలకు రిజర్వేషన్ ఇవ్వాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ర్యాలీలో ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి, జిల్లా కార్యదర్శి సుధారాణి, సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.గోపాలం, సిఐటియు నాయకులు సురేష్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలల సీఆర్టీలకు జీతాలు చెల్లించండి

**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** పార్వతీపురం ఐటిడిఏ పరిధి లో పలు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న సిఆర్టీలకు తక్షణమే జీతాలు చెల్లించాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పల్లా సురేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... జిల్లాలో పలు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు లేరని, ఉపాధ్యాయ సీఆర్టీ లకు జీతాలు లేవనీ, ఇటివలే పలు గిరిజన ప్రాంతాలలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో కూడా ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు చదువులకు దూరం అవుతున్నారని అన్నారు. ఈ మేరకు పలు పాఠశాలలో జూన్ నెల నుంచి ఉపాధ్యాయులు లేరని, దీంతో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో గిరిజన విద్యార్థుల చదువులు రోజు రోజుకు దిగజారిపోతున్నాయని ఆరోపించారు. పాఠశాలలకు పంపించేందుకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని, ఉపాధ్యాయుల సీఆర్టీ లకు ప్రభుత్వం నుండి రెన్యువల్ ఉత్తర్వులు వచ్చిన తరువాత ఇంతవరకు ఉపాధ్యాయులకు జీతాలు లేవని అన్నారు. ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న సీఆర్టీ లకు వెంటనే జీతాలు చెల్లించాలని గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు పల్ల సురేష్ తదితరులు డిమాండ్ చేశారు.

# రెండు రోజుల్లో బైరిపురం ఫీల్డ్ అసిస్టెంట్‌కు నోటీసులు.!

### మేజర్ న్యూస్ చెప్పింది అక్షర సత్యం.!
### తొలగింపుకు సర్వం సిద్ధం చేసిన అధికారులు.!




**మెరకముడిదాం, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** మేజర్ న్యూస్ లో మే19 న" కామేష్" రీ" ఎంట్రీపై క్షేత్ర, సాంకేతిక సహాయకుల గుండెల్లో దడ" అంటూ వచ్చిన వార్తా కథనం వాస్తవ రూపం దాల్చింది. దీనికి కొండలావేరు ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్ బలం చేకూర్చింది. ఇది ఒక్కటే కాదు మరో ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్లు సస్పెండ్ కాడానికి లైన్లో ఉన్నట్లు అధికార వర్గాలు నుంచి వచ్చిన సమాచారం. వారి ఉద్యోగాలు దిన, దిన గండంగా మారాయని చెప్పడానికి కొండలావేరు సస్పెన్షన్ ఉదాహరణగా చెప్పవచ్చు. మండలం లో కొండలావేరు ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెండ్ తో ప్రారంభమైన సస్పెన్షన్స్ లు ఇప్పుడు శ్యామాయవలస, బైరిపురం వంతు వచ్చాయి. ఇప్పటికే నాలుగు మార్లు ఉపాధి హామీ పథకం ప్రోగ్రామింగ్ అధికారి, ఇంచార్జి ఏపీఓ శ్యామాయవలస ఫీల్డ్ అసిస్టెంట్ పై విచారణ జరిపి డెసిషన్ ను హెూల్డులో ఉంచారు. శ్యామాయవలస ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్ష న్ అంశం ఇద్దరి మండల మండల నాయకుల మధ్య నలుగుతున్న విషయం కాబట్టే నిర్ణయం ప్రకటించడానికి ఊగిసలాడుతున్నారు. ఈ విషయమై అధిష్టానం ఆదేశాలు కోసం అధికారులు ఎదురు చూస్తున్నట్లు భోగట్టా! ఈ లోగా అధికార పార్టీ తాజా ఆదేశాలు తో బైరిపురం ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్ కు అధికారులు మార్గం సుగమం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. రెండు రోజుల్లో బైరిపురం ఫీల్డ్ అసిస్టెంట్ కు నోటీసులు ఇచ్చే అవకాశం ఉందని తెలిసింది. మండల ఫీల్డ్ అసిస్టెంట్లు అభద్రతా భావానికి లోనై దిన, దిన గండంగా విధులు నిర్వహిస్తున్నారని చెప్పడానికి ఈ ఉదాహరణలు చాలవా! అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. మండలంలో ఫీల్డ్ అసిస్టెంట్లులలో కొన్నాళ్లుగా మొదలైన ఈ అలజడికి, అగ్నికి, వాయువు తోడైనట్లు, అధినాయకత్వం ఆదేశాలు ఇవ్వడంతో ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగులపై అధికారులు ఉక్కు పాదం మోపుతున్నారు. ఇదిలా ఉండగా ఉపాధి హామీ పథకం ఉద్యోగులలో వర్గ విభేదాలు తారా స్థాయి కి చేరుకున్నాయి. దీంతో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ లు ఒత్తిడికి లోనవుతున్నారు. ఈ అంశం రాబోయే రోజుల్లో తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయనిపలువురు అభిప్రాయంగా ఉంది.

# వర్షాలకు కొట్టుకుపోయిన రాజుపాకల అప్రోచ్ బ్రిడ్జి..

**- రాకపోకలకు అంతరాయం.**

**- నిలిచిపోయిన వాహనాలు.**






**చింతపల్లి, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** చింతపల్లి – నర్సీపట్నం ప్రధాన రహదారిలోని రాజుపాకలు గ్రామం వద్ద నిర్మించిన అప్రోచ్ రోడ్డు కు గండి పడింది. చింతపల్లి – లంబసింగి మార్గ మధ్యలోని జాతీయ రహదారి పనులు జరుగుతున్న నేపథ్యంలో రాజుపాకల గ్రామం వద్ద వంతెన నిర్మాణం జరుగుతోంది. ఈ క్రమంలో తాత్కాలికంగా అప్రోచ్ రోడ్డును అధికారులు నిర్మించారు. గత కొన్ని నెలలుగా ఈ రహదారి గుండానే వాహనాలు రాక పోకలు జరుగు తున్నాయి. కాగా చింతపల్లి ఏజెన్సీ లో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చింతపల్లి మండలం లోని రాజపాకలు గ్రామం వద్ద తాత్కాలికంగా నిర్మించిన అప్రోచ్ రోడ్డుకు ఆదివారం గండి పడింది. అలాగే వంతెన సమీపంలో నీరు పూర్తిగా నిలిచి పోవడంతో వాహన రాకపోకలకు అంతరాయం కలగగా, ఎటువైపు ఉన్నా వాహనాలు అటువైపునే నిలిచిపోయాయి. ఇదిలా ఉండగా ఏజెన్సీ లో కురు స్తున్న వర్షాల కారణంగా చింతపల్లి గ్రామంలో ఉన్న కాలువల ద్వారా నీరు దిగువ ప్రాంతాలకు వెళ్లాల్సి ఉన్నప్ప టికీ వెళ్లకపోవడంతో రహ దారులు పైనే నీరు ప్రవ హించింది. అలాగే చింతపల్లి మండలం లోని మడిగుంట గ్రామం లోఉన్న పంట పొలాలు వర్షాల కారణంగా నీట మునిగాయి.

# వ్యాక్సిన్ తీసుకోనని పిల్లలకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం

**- 18 నుండి 23 వరకు వారం రోజులపాటు స్పెషల్ డ్రైవ్**

**- అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోనూ స్పెషల్ డ్రైవ్**

**- ప్రభుత్వం నుంచి ఆదేశాలు జారీ**




**చింతపల్లి, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** జాతీయ వ్యాధి నిరో ధక టీకాల కార్యక్రమం ననుసరించి, వ్యాక్సిన్ తీసుకొనకుం డా ఉండిన (క్రమం తప్పిన) పిల్లలకు తప్పనిసరిగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించేందు కు వైద్య ఆరోగ్యశాఖ చర్యలు చేపట్టింది.దీంతో ఈనెల 18 వ తేదీ నుండి 23వ తేదీ వరకు వారం రోజు ల పాటు ఈ వ్యాధి నిరోధక టీకాల ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమము జరగ నుంది. ఈ కార్యక్రమమునకు సంబం ధించి సూక్ష్మ ప్రణాళికలు రూపొం దించి ఉన్నతాధికారు లకు నివేదిక సమర్పించాలని ఆదేశించింది. ఈ మేరకు 9 నెలలు నిండిన చిన్నారు లకు ఇచ్చే మీజిల్స్ రూబెల్లా మొదటి టీకా, 16– 24 నెలలకు ఇచ్చే మీజిల్స్ రూబెల్లా రెండవ టీకా, ఐదు సంవ త్సరాల వయసు నిండిన పిల్లలకు ఇచ్చే డిఫ్తీరియా, పెర్ట్యూసిస్, టెటనస్ (డి పి టీ 2 ) రెండవ టీకా,10సంవత్సరాల వయసు కలిగిన/నిండిన పిల్లలకు ఇచ్చే టి డి వ్యాక్సిన్, 16 సంవత్సరముల వయసు కలిగిన పిల్లలకు టీ డీ 16 టీకాలను పిల్లలకు గ్రామాల లోనూ అన్ని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాల ల్లోనూ ఈ కార్యక్రమం నిర్వహించాలని ఎంపిక చేస్తూ, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారుల (ఆంధ్ర ప్రదేశ్ కుటుంబ సంక్షేమ శాఖ, కమిషనర్, ఎన్ హెచ్ ఎం. మిషన్ డైరెక్టర్) నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో సోమవారం నుండి ఈ ప్రత్యేక కార్యక్రమము గా (స్పెషల్ డ్రైవ్) వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ను వైద్య సిబ్బంది నిర్వ హించనున్నారు. జాతీయ వ్యాధి నిరోధక టీకాల పట్టికను అనుసరిం చి, వివిధ కారణాలు రీత్యా ఎం ఆర్ 1, ఎం ఆర్ 2, డి పి టి 5 సంవ త్సరముల , టి డి 10 సంవత్సరా లు, టి డి 16 సంవత్సరముల టీకా లు తీసుకొనని చిన్న పిల్లలకు సోమవారం నుండి 23 వ తేదీ వరకు జరుగు ఈ ప్రత్యేక కార్యక్రమంలో టీకాలు ఇప్పించే బాధ్యతను తల్లిదండ్రులు తీసుకోవలసి ఉంది. అదే క్రమంలో పిల్లలకు టీకాలు వేసేందుకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది గ్రామాల వారీ గా లబ్ధిదారుల డ్యూ లిస్ట్ లను (సూక్ష్మ ప్రణాళిక) ఇప్పటికే సిద్ధం చేసారు.ఈ నేపథ్యం లో వారం రోజులపాటు జరుగు ఈ టీకాల ప్రత్యేక కార్యక్రమం ను వ్యాక్సిన్ తీసుకోకుండా మిగిలి ఉన్న (క్రమం తప్పిన) పిల్లలు సద్వినియోగం చేసుకోవలసి ఉంది ఇలాఉండగా ఈ ప్రత్యేక కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు పిల్లల తల్లిదండ్రులు, వైద్య సిబ్బంది కి సహకరించ వల సిందిగా వైద్య ఆరో గ్యశాఖ విజ్ఞప్తి చేస్తోంది. ఇదిలా ఉండగా ఈ స్పెషల్ డ్రైవ్ కార్య క్రమంలో శతశాతం విజయవంతం అయ్యేందుకు వైద్య ఆరోగ్య శాఖ లక్ష్యం నిర్దేశించగా, లక్ష్యాలను పూర్తి స్థాయిలో అధి గమించేందుకు వైద్య సిబ్బంది ఆ దిశగా కృషి చేయాల్సి ఉంది.

# హై కోర్టు న్యాయమూర్తి తుహీన్ కుమార్‌కు ఘన సన్మానం



**పాలకొండ, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా గేదెల తుహీన్ కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పాలకొండ బార్ అసోసియేషన్ తరుపున చిరు సన్మానం చేశారు. పాలకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్యామ్యూల్ అధ్యకతన నిర్వహించిన ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి హరిప్రియ పాల్గొన్నారు. న్యాయమూర్తి తుహీన్ కుమార్ కు దంపతులకు దుస్సాలువ కప్పి, సన్మాన పత్రం తో ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ న్యాయవాదులు. ఉత్తరవెల్లి మురళీ మెహన్, ఎం. వెంకటేశ్వర రావు, బలగ బుజ్జి, చందాక జగదీష్, తిర్లంగి ఉపేంద్ర, కనపక సూర్య ప్రకాషారావు, బత్తిన మెహన్, నల్లి శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పాలసీబజార్‌లో టాటా ఏఐఏ శుభ్ శక్తి

TATA AIA LIFE INSURANCE

**విశాఖపట్నం, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** సాంప్రదాయకంగా, టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు పురుష కేంద్రీకృత విధానంతో రూపొందించబడ్డాయిని, దీనిని దృష్టిలో పెట్టుకొని మహిళా ప్రాధాన్యత పరంగా టాటా ఏఐఏ శుభ్ శక్తి పేరుతో ఒక ప్లాన్ ప్రారంభించినట్లు టాటా ఏఐఏ చీఫ్ కంప్లైయన్స్ ఆఫీసర్ గాయత్రి నాథన్ వెల్లడించారు. ఈ బీమా ఆన్లైన్లో కూడా అందుబాటులో ఉందని, పాలసీ బజార్ ద్వారా ఈ బీమా పొందవచ్చని చెప్పారు. భారతీయ మహిళల భీమా కొనుగోలు ప్రవర్తన మారుతోందని, పాలసీబజార్ సెప్టెంబర్ 2024 రిపోర్ట్ ప్రకారం, టర్మ్ ఇన్సూరెన్స్ పథకాలను కొనుగోలు చేసే మహిళల సంఖ్య 80 శాతం పెరిగిందన్నారు. ఇది మహిళలలో టర్మ్ ఇన్సూరెన్స్ మరియు ఆర్థిక చేరిక కోసం డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని సూచిస్తుందన్నారు. టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కో లిమిటెడ్. .ఈ మార్గదర్శక, మహిళా కేంద్రీకృత టర్మ్ ఇన్సూరెన్స్ ప్లాన్ ప్రత్యేకంగా భారతదేశంలో పనిచేసే మహిళల కోసం రూపొందించబడిందన్నారు. సరసమైన ప్రీమియంల వద్ద సమగ్ర కవరేజ్ మరియు తగిన ఆరోగ్య ప్రయోజనాలను అందించడం ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యం సాధించడానికి ఇది వారికి అధికారం ఇస్తుందన్నారు. పాలసీబజార్ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ వివేక్ జైన్ మాట్లాడుతూ, “భీమా ఈ పదం మహిళలకు అవసరమైన ఆర్థిక సాధనంగా మారుతోందన్నారు. మహిళా సెంట్రిక్ టర్మ్ ప్లాన్ యొక్క భావన, ప్రత్యేకంగా భారతదేశంలో పనిచేసే మహిళల కోసం రూపొందించబడిందని చెప్పారు.

# నిత్య కృషి వలుడు ఆ ఉపాధ్యాయుడు



**లక్క వరపుకోట, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** మండలం లోని ఎల్ కోట తలారి గ్రామం కి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గుమ్మడి శ్రీనివాస రావు (ఎం ఏఇంగ్లీష్ బిఈడి) తన సమయాన్ని ఎక్కువ శాతం విద్యార్థులకు విద్యా బుద్దులు నేర్పించి వారు ఉన్నత శిఖరాలు అందు కోవాలని తపించే ఆధునిక ఉపాధ్యాయుడు ఈ శ్రీనివాస్ అందుకే అతడిని నిత్య కృషి వలుడు అనడం సమంజసం ఇతను ప్రాధమిక పాఠశాల లో ఉపాధ్యాయుని గా 1997 లోఎల్ కోట మండలం కొత్త మార్లపల్లిలో అరగ్రేటం చేసి అంచంచెలు గా తన బోదన ద్వారా అందరి ద్రుష్టిని ఆకర్శించి ఎన్నో అవార్డు లు అందుకున్నారు ఉత్తమ ఉపాధ్యాయుడి గా 2006 అలాగే 2008 లో జిల్లా విద్యా శాఖ అధికారులు నుంచి ప్రశంసలు అలాగే అవార్డు అందుకున్నారు 2009 లో స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందిన అయన ఎల్ కోట జడ్పీ ఉన్నత పాఠశాల లో 8 ఏళ్ళు ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా పని చేసి ఉపాధ్యాయులు అందరు ఒక టీం గా ఏర్పడి ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా తన వంతు కృషి చేసారు అలాగే తన పుట్టిన ఊరికి అక్కడి పేద మధ్య తరగతి విద్యార్థుల ఎదో ఒక సహాయం చేయాలి అని వారి శ్రేయస్స్ ని కోరుకుని తన సొంత స్థలం లో చేయూత లైబ్రరీ ఏర్పాటు చేసి చేయూత స్వచ్ఛంద సంస్థ కు పునాది వేసి విదర్థులకు ఉచిత పుస్తకాలు ఉచిత వేసవి తరగతులు ఇంటర్ నేట్ ఏర్పాటు వంటి అనేక సేవా కార్యక్రమాలు గ్రామస్తులు స్నేహితుల సహకారం తో చేపట్టారు అప్పుడు మొదలు పెట్టిన చేయూత సంస్థ ఇప్పటికి పని చేస్తూ ఎందరో పేద విద్యార్థుల పాలిట బాసటగా నిలిచింది ఈ సంస్థ కు ప్రధాన కార్యదర్శి గా గుమ్మడి శ్రీనివాస రావు తన సేవలు అందిస్తున్నారు గత కొన్నేళ్లు గా కొట్యాడ వున్నత పాఠశాల లో ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా తన డైన శైలి లో విద్యార్థులకు ఇంగ్లీష్ నేర్పిస్తూ పదవ తరగతి లో నూటికి నూరు శాతం రిజల్ట్స్ తెచ్చుకునే లా అందరి ఉపాధ్యాయ బృందం తో కలిసి కృషి చేస్తున్నారు ఈ పాఠశాల విద్యార్థులు ఇప్పటి వరకు శతసాతం రిజల్ట్స్ తెచ్చు కోవడం తో పాటు జిల్లా స్థాయి లో 2 వ ర్యాంక్ తెచ్చు కునే స్థాయి కి ఇదిగారు ఇంగ్లీష్ బాష పై విద్యార్థులు పట్టు సాధించి ఇంగ్లీష్ పై వున్నా భయం పోగొట్టాలి అనే ఉద్దేశ్యం తో గుమ్మడి శ్రీనివాస్ తన ఆలోచన ద్వారా ఇంగ్లీష్ క్లబ్ ఏర్పాటు చేసి వీరికి ప్రత్యేక తరగతులు నిర్వహించడం ద్వారా అందరి ప్రశంసలు అందుకున్నారు ఇలా చెప్పు కుంటూ పోతే 28 ఏళ్ల సర్వీస్ లో ఎన్నో మైలు రాళ్లు ఎన్నో అవార్డులు అందుకున్నారు ఒక ప్రక్కన ఉపాధ్యాయునిగా ఇంకో ప్రక్కన సమాజ సేవకునిగా అలాగే ఉపాధ్యాయ సంగం జిల్లా ఉపాధ్యక్షులు గా అనేక పత్రాలు పోసిస్తూ నిత్య కృషి వాల్యూడిగా అందరి మన్ననలు పొందతూ తన డైన శైలిని కొనసాగిస్తున్న ఈ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు అందరికి ఆదర్శ ప్రాయుడు తను చదివిన చదువుకీ తను చేస్తున్న వృత్తికీ తగిన న్యాయం చేస్తున్న గొప్ప వ్యక్తి గా శ్రీనివాస్ రావు ని పేర్కొనడం సముచితం అని పిస్తుంది ఇటు వంటి ఉపాధ్యాయులు మరింత మంది ప్రతి ప్రభుత్వ పాఠశాల లో ఉంటే ప్రభుత్వ పాఠశాల ల ప్రగతి అదే విదంగా అక్కడ విద్యను అభ్యసించే విద్యార్థుల భవిత పరుగులు పెడుతుంది అనడంలో అతిశయోక్తి కాదేమో అంకిత భావం కలిగిన ఇటువంటి ఎందరో ఉపాధయుల కోవలో ఎల్ కోట తలారి గ్రామ వాసి ఉండడం ఇటు గ్రామానికి మన మండలం కీ గర్వ కారణమే కదా

# సంగీవలస అల్లూరి సీతారామరాజు కాలనీ జలమయం

**తగరపువలస, ఆగష్టు 17, మేజర్‌న్యూస్:** తగరపువలస స్థానిక సంగీవలస అల్లూరి సీతారామరాజు కాలనీ పూర్తి గా నీట మునిగింది. ఆదివారం కురిసిన వర్షానికి లోతట్టు గా ఉన్న కాలనీ లో వర్షపు తో మునిగింది. ప్రజలు తీవ్ర ఇబ్బంది కి గురైయ్యారు.

# పి.ఎ.సి.ఎస్.అధ్యక్షులుగా నర్సుపల్లి పదవీ స్వీకారం



**తెర్లాం, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** తె ర్లాం ప్రాథమిక కోఆపరిటివ్ సొసైటి అధ్యక్షులుగా నర్సుపల్లి వెంకటేశ్వర రావు ఆదివారం పదవీ స్వీకారం చేశారు. ఈ యన విద్యా రంగంలో ను వాణిజ్య వ్యాపారవేత్త రాజకీయ రంగంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. గతంలో ఎం.పిటి.సి.గా రాజీకీయ రంగ ప్రవేశం చేసి మాజీ ఎంపి.పి. జెడ్.పి.టి.సి ప్రతినిధిగా పనిచేసి రాజకీయ నాయకులు మనసు దోసుకున్న మంచి మనిషిగా గుర్తింపు పొందారు. బొబ్బిలి రాజుల వెంట సుదీర్ఘ కాలంగా పని చేస్తూ వినయ విధేయతలతో వారి మనసు దోచుకున్న వ్యక్షి గా కొనియాడక తప్పదు. వారి తలిదండ్రులు నర్సుపల్లి అప్పల స్వామి విశ్రాంతి వెటర్ని డాక్టర్ గా పనిచేసి తె ర్లాం కో – ఆపరేటివ్ అధ్యక్షులుగా పనిచేశారు.ఆలాగే అతని తల్లి పార్వతమ్మ మాజీ ఎం.పి.పి.పదవి చేపట్టారు. అతని భార్య రామలక్ష్మి మాజీ జెడ్.పి.టి.సి. గా పనిచేశారు. ఒక మాటలో చెప్పాలంటే రాజీకీయా పదవులు ఆ ఇంట మారు మ్రోగాయంటే అతిశయోక్తి కాదు. అంతటి రాజకీయ చరిత్ర కలిగిన వెంకటేశ్వర రావు రాజకీయ ప్రస్థానం సాగిస్తూ బొబ్బిలి రాజా బ్రదర్స్ వారి ఆశీస్సులతో పదవులు సాధించి వారి కి అనుచరణు గా ఉంటూ ప్రజల ఆశీస్సులు అందుకోవాలని రాణించాలని అతని కోరిక నెరవేరేలా కొరుకొందామా ..మరి.! అలాగే పెరు మాలి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం అధ్యక్షుడు గా కుచర్ల పాటి జగ్గరాజు నందిగాం సొసైటి అధ్యక్షులుగా రమణలు కూడా పదవీ స్వీకారం చేశారు. వారి పదవీ స్వీకారం పట్ల వారి సహచ రులు మిత్రులు బంధువులు స్నేహితులు తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఏగిరెడ్డి భాస్కరరావు కుమారుడిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**సీతానగరం, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు ఏగిరెడ్డి భాస్కరరావు, కుమారుడు దంపతులను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రగారు ఆశీర్వదించారు. భాస్కర్ రావు కుమారుడు వివాహం ఇటీవల జరిగింది. ఆ వివాహానికి హాజరు కాలేకపోయిన ఎమ్మెల్యే విజయ్ చంద్రగారు ఆదివారం సీతానగరం మండలం అంటిపేట గ్రామంలోని భాస్కర రావు ఇంటికి వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కంకణపల్లి అరవింద్ తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి ముగింపు వేడుకలు



**చీపురుపల్లి, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక చీపురుపల్లి కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో ఆదివారం శ్రీ కృష్ణ ఉత్సవ విగ్రహం ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి వేడుకలు ముగింపు సందర్భంగ హిందూ జ్ఞాన వేదిక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణుడి ప్రతిమను శ్రీకృష్ణ జన్మాష్టమి రోజు స్థానిక వీరబ్రహ్మాం గారి గుడి వద్ద కొలువు తీర్చి నిత్య పూజలు నిర్వహించారు. అనంతరం భగవద్గీత శ్లోక పారాయణం శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం వీరబ్రహ్మాం గారి గుడి నుండి ఆంజనేయ పురం కాలనీ, చీపురుపల్లి ప్రధాన రహదారి, వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లలిత హాస్పిటల్ మోహన్, ఉత్సవ నిర్వాహకులు సూర్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవాలు



**విశాఖపట్నం, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** వన్ టౌన్ లోనిస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవాలు ఆదివారంతో ముగిసాయి. ముగింపు పూజా కార్యక్రమాలకు 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు హాజరయ్యారు. శ్రీకృష్ణ భగవానునికి జరిగిన ప్రత్యేక పూజలో ఆయన పాల్గొన్నారు. అనంతరం జరిగిన ఊరేగింపు కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులతో కదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది తూచా తప్పకుండా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను స్వామి వివేకానంద సంస్థ ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. అలాగే మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం తోపాటు గోపూజ, గాయత్రి హెూమం, ఉ ట్టు కొట్టు కార్యక్రమాలు సంస్థ నిర్వహించిందన్నారు. సంస్థ చేపట్టే కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఈ సందర్భంగా విల్లూరి హామీ ఇచ్చారు. కాగా ఈ కార్యక్రమానికి హాజరైన భాస్కర్ రావుకు స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఈస్ట్%దీ.జీ్రా%. కో కన్వీనర్ సన్యాసిరావు , సంస్థ ఉచిత ట్యూషన్ విద్యార్థులు, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నరకానికి నకళ్ళు అరకులోయ ఘాట్ రోడ్డు

## భయాందోళనలో ప్రయాణీకులు-వాహన చోదకులు



**అరకులోయ, ఆగస్టు 17,మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రధాన ఘాట్ రోడ్డు ప్రయాణం నరకానికి నకళ్ళుగా తయారయ్యింది. గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా ఏకధాటిగా కురుస్తున్న కుండపోత వర్షాలకు ఘాట్ రోడ్డు దెబ్బతింది.పలుచోట్ల రహదారి కోతకు గురి కావడం,మరికొన్ని ప్రాంతాల్లో రోడ్లకు గండ్లు పడడం,పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడం,రాళ్లు పైకి తేలి అస్తవ్యస్తంగా మారింది.దీంతో ఘాట్ రోడ్డు ప్రయాణం అంటేనే వాహన చోదకులు, ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రయాణానికి అనువుగా లేని ఈ రోడ్డులో ప్రయాణించే వారిలో కొందరు ప్రమాదాలకు గురవుతూ ఆసుపత్రిపాలవుతున్నారు. గుంతల కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించడానికి కూడా వీలు లేకుండా పోతుంది.ప్రతిరోజు వివిధ రకాల వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్న ఈ ఘాట్ రోడ్డుపై పాలకులు,అధికారులు నిర్లక్ష్యం వహించడం పై ప్రయాణికులు,వాహన చోదకులు,ఈ ప్రాంతం గిరిజనులు,వ్యాపారులు, ఉద్యోగులు,విద్యార్థులు, ముఖ్యంగా పర్యాటకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ఇప్పటికైన ఘాట్ రోడ్లలో ఏర్పడ్డ గుంతలను పూడ్చి,దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు చేయించి ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# రైతులును నిండా ముంచిన బిబిజి లేఔట్

### అక్రమ లేఔట్ వలన నీట మునిగిన పంట పొలాలు
### అక్రమ లేఔట్‌కు కొమ్ముకాస్తున్న అధికారులు



**పద్మనాభం, ఆగస్టు 17,మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం పాంద్రంగి పంచాయతీ పరిధిలో పాంద్రంగి నుండి సంగివలస వెళ్లే రోడ్డుకు ఆనుకొని మునివాని పాలెం దగ్గర్లో వేసిన బిబిజి లేఔట్ రైతులను నిండా ముంచింది. పచ్చని వరి పొలాల మధ్య వేసినటువంటి బిబిజి లేఔటు చుట్టుపక్కల రైతులకు వర్షం పడినప్పుడల్లా వారి పంట నష్టానికి గురవుతున్నాయి.గతంలో పాంద్రంగి నించి మునువానిపాలెం , పాంద్రంగి పొలాల మధ్యలో పైనుంచి కింది వరకు నీరు పోవడానికి కాలువలు ఉండేవి . ఈ లేఔట్ వచ్చిన తర్వాత దాని పరిధిలో ఉన్న కాలువలు అన్ని కుదించి చిన్న నారుమడికి వెళ్లే కాలువల మల్లే బిబిజి లేఔట్ వారు కాలువలను కప్పి వేయడం వలన, లేఔట్ చుట్టూ బలమైన గోడ కట్టేయడం వల్ల వర్షాలు పడినప్పుడు పైనుంచి నీరు కిందకు వచ్చి ఈ లేఔట్ దగ్గర ఆగిపోవడంతో ఓ పెద్ద చెరువును తలపిస్తూ రైతులు ఎంతో కష్టపడి వేసుకున్న వరి పంట అంతా కూడా నీటి మునిగి, పంట చనిపోవడం జరుగుతుంది .దీనిపై ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ తూ తూ మంత్రంగా ఒక చిన్నపాటి కాలువను లేఔట్ లో ఇటు వైపు నుంచి అటువైపుకు వేసి వదిలేయడంతో నీరు పోవడానికి ఇబ్బంది అయి పంట మునిగిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఈ లేఔట్ కి పర్మిషన్ ఇచ్చిన అధికారులు గానీ వుడా అప్రూవల్ అధికారులు గానీ ఏ రోజు వచ్చి తనిఖీ చేసిన పాపాన పోలేదని, భారీగా ముడుపులు అందడం వల్లే రైతులు సమస్యలను అధికారులు పట్టించుకోవడంలేదని రైతులు తమ గోడును వెల్లబుచుకున్నారు . ఈ లేఔట్ కు ఆనుకొని మరొక లేఔట్ మధ్య రైతులకు సంబంధించి పెద్ద కాలువ ఉండేది .ఎంత పెద్ద వర్షం పడినా ఆ కాలువ గుండా వీలైనంత నీరు కింద పొలాల ద్వారా బయటికి పోయేది .ఆ కాలువను కూడా కుదించేయటంతో నీరు ప్రవాహం పూర్తిగా తగ్గిపోయి, పెద్ద చెరువును తలపించే విధంగా నీరు నిలవ ఉండిపోతుంది .బిబిజి లేఔట్ వారు అక్రమంగా రైతుల కాలవులను కబ్జా చేసి కుదించేయడం వల్ల రైతులు పండించే పంట నీట మునిగి, నీరు నిలవ ఉండిపోయి పంట నష్టపోతున్నారు ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి దీనిపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకుని, రైతులకు న్యాయం చేస్తారని స్థానిక రైతులు వేడుకుంటున్నారు.

## పర్యాటకుల భద్రతకు విజిబుల్ పోలిసింగ్

### 3 ద్విచక్ర వాహనాల మంజూరు



**అరకులోయ, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య అధికమవుతోంది.దీంతోపాటు రోడ్డు ప్రమాదాలు కూడ పెరిగిపోతున్నాయి.పర్యాటక కేంద్రంగా దినదినాభివృద్ధి చెందుతున్న అరకులోయలో ట్రాఫిక్ సమస్య,రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి పోలీసు యంత్రాంగం నిరంతరం శ్రమిస్తోంది.అయినప్పటికీ ఈ సమస్య పరిష్కారం కావడం లేదు.ఈప్రాంతం పరిస్థితిని స్వయంగా తెలుసుకున్న అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అమిత్ బర్గర్ సరికొత్త ఆలోచనలతో రోడ్డు ప్రమాదాలు,ట్రాఫిక్ సమస్యను నివారించేందుకు చర్యలు చేపట్టారు.అరకులోయను సందర్శించే దేశ,విదేశీ పర్యాటకులు,స్థానికుల భద్రత దృష్ట్యా విజిబుల్ పోలీస్సింగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఇందులో భాగంగా అరకులోయ పోలీస్ స్టేషన్ కు అల్లూరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కొత్తగా మూడు మోటారు బైకులను మంజూరు చేశారు.ఈ ద్విచక్ర వాహనాలతో పోలీసులు సంచరిస్తూ ట్రాఫిక్ సమస్య ను,రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు కృషి చేస్తారు.అల్లూరి జిల్లా ఎస్పీ మంజూరు చేసిన మూడు మోటారు బైకులకు శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో సాంప్రదాయ బద్దంగా పూజలు నిర్వహించి అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.హిమగిరి, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి. గోపాలరావు పచ్చ జెండా ఊపి ఆదివారం ప్రారంభించారు.ఈ ప్రాంతంవాసులు,పర్యాటకుల భద్రతకు ప్రాధాన్యతనిచ్చి ట్రాఫిక్ సమస్య,రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం ద్విచక్ర వాహనాలు మంజూరు చేసిన అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అమిత్ బర్గర్ కు స్థానికులు, పర్యాటకులు,పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో నేరాలు,ఘోరాలను నియంత్రించేందుకు ప్రభుత్వం కొత్తగా ఓ ప్రత్యేక వాహనాన్ని మంజూరు చేసిన విషయం పాఠకులకు తెలిసిందే.

## వినాయక చవితి ఉత్సవ రాట



**విశాఖపట్నం, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** నగరంలోని 29వ వార్డు అంతోని నగర్, అడివమ్మ సందులో నిర్వహించనున్న వినాయక చవితి మహోత్సవాలకు గాను ఆదివారం ఉత్సవరాటను వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 29 వ వార్డు జనసేన సీనియర్ నాయకులు మన్యాల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలందరూ తొలి పూజగా భావించే వినాయక చవితి మహోత్సవములకు రాట వేయడం ఆనందనీయమన్నారు. అందరూ కలిసికట్టుగా వినాయక మండపాన్ని ఏర్పాటు చేసి సమిష్టిగా చవితి ఉత్సవాలు జరపాలని నిర్వాహకులకు సూచించారు. ఉత్సవాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా మన్యాల శ్రీనివాస్ తెలిపారు.

## పరవాడ అంటే ఆర్టీసీ అధికారులకు చిన్న చూపు

### ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోరు

### గ్రామంలోనికి బస్సులు రాకుండా బైపాస్ రోడ్‌లో ప్రయాణం అవస్థలు పడుతున్న పలువురు ప్రయాణికులు




**పరవాడ, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** ఆర్టీసీ అధికారులకు పారిశ్రామిక వాడ పరవాడ అంటే చిన్న చూపుగా మారింది గత కొన్ని రోజులుగా పరవాడ గ్రామంలోనికి ఆర్టీసీ బస్సులు రాకుండానే బైపాస్ మీదుగా వెళ్లడంతో పరవాడ గ్రామానికి చేరుకునే ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. గ్రామంలో ఇరుకు రోడ్లు పేరుతో ఇప్పటివరకు ఆర్టీసీ బస్సులను బైపాస్ రోడ్డులోకి మరలించడంతో పరవాడలో బస్సులు కోసం ఎదురుచూసే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని బస్సులు మాత్రమే పరవాడ గ్రామంలోనికి వెళ్లడంతో మిగిలిన బస్సులు వెళ్లక విశాఖపట్నం నుండి వస్తున్న ప్రయాణికులు పరవాడ సబ్‌స్టేషన్ వద్ద దిగి సుమారు రెండు కిలోమీటర్లు గ్రామంలోనికి నడుచుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఆర్టీసీ అధికారుల అలసత్వం కారణంగా ఏర్పడింది. గాజువాక డిపో నుండి నడుపుతున్న 400 వై ఎలమంచిలి బస్సులు గ్రామంలోపలికి రాకుండా ఆర్టీసీ సిబ్బంది సౌకర్యం కోసం అధికారులు పరవాడ బైపాస్ మీదుగా బస్సులు నడపడాన్ని ప్రయాణికులు తప్పుపడుతున్నరు . ప్రయాణికుల అవస్థలు మాత్రం అధికారులు అర్థం చేసుకోవడం లేదు. మరోవైపు ప్రజాప్రతినిధులకు పలువురు ఫిర్యాదు చేసిన వారు కూడా తమకు పట్టనట్లు వ్యవహరించడంతో పరవాడ గ్రామానికి ఇప్పటి వరకు వస్తున్న ఆర్టీసీ బస్సులు కూడా ఇకపై రావేమో అని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి అన్ని బస్సులు కూడా పరవాడ గ్రామం మీదుగా ప్రయాణించే విధంగా చూడాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు. పరవాడ గ్రామం నుండి రోజు అనేక వేలమంది గాజువాక, వైజాగ్ వెళుతూ ఉంటారు మీరందరూ కూడా వెళ్లడానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న సబ్ స్టేషన్కు వచ్చి బస్సు ఎక్కవలసి వస్తోంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల సమస్యలు తీర్చడానికి తమ వంతు ప్రయత్నంగా బైపాస్ మీదుగా వెళుతున్న బస్సులను పరవాడ గ్రామంలోని వచ్చే విధంగా చేయాలని ఆశిద్దాం.

## ఘనంగా ఏపీయూడబ్ల్యూజే

## 9వ ఆవిర్భావ దినోత్సవం

### చింతపల్లి ప్రెస్ క్లబ్ పాత్రికేయులు




**చింతపల్లి, ఆగస్టు 17, మేజర్‌న్యూస్:** జర్నలిస్టులు ప్రజా స్వామ్యానికి నాలుగవ స్థంభం అని, ప్రజలకు సమాచారం అందించడం లోనూ ప్రభుత్వం, అధికారులు జవాబుదారీగా వ్యవహరిం చడంలో పాత్రికేయులు కీలక పాత్ర పోషిస్తు న్నారని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ చింతపల్లి ప్రెస్ క్లబ్ అభిప్రాయం వ్యక్తం చేసింది. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయ కత్వం పిలుపు మేరకు ఆదివారం (ఆగస్టు 17) చింతపల్లి మండల కేంద్రంలో 69వ ఆవిర్భావ దినోత్సవ బ్యానర్ చేత బూని ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భం గా ప్రెస్ క్లబ్ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులు విధి నిర్వహణలో ఎన్నో ఆటుపోట్లు ఉన్నప్పటికీ, ఆర్థిక సమస్యలు కృంగదీస్తున్నప్పటికీ ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా ఎంచుకున్న వృత్తికి అన్ని విధాల న్యాయం చేయా లన్న సంకల్పంతో కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వాల కు ప్రజలకు వారదులుగా వ్యవ హరిస్తూ అధికారుల ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించ డంలో ముఖ్య భూమిక పోషిస్తున్న పాత్రికేయుల సమస్యలు మాత్రం సమస్యలుగానే మిగిలి పోతున్నా యన్నారు. జర్నలిస్టులకు వృత్తి పరంగా న్యాయంగా దక్క వలసిన ఎన్నో సంక్షేమ ఫలాలు అందని పరిస్థితి నెలకొందన్నారు. గత ప్రభుత్వంలో వైకాపా ఎజెండా లో పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించి గృహ నిర్మాణాలు పూర్తి చేస్తామన్న వైకాపా సర్కార్ ఆ హామీని నిలబెట్టుకో లేదన్నారు. కూటమి ప్రభుత్వం కొలువు దీరి ఏడాది పూర్తి అయిన ప్పటికీ నేటికీ జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియలో జాప్యం జరుగు తుందన్నారు. జర్నలిస్టుల ఆర్థిక భద్రత కోసం పొరుగు రాష్ట్రాలలో సుమారు పదివేల నుంచి 15 వేల రూపాయల వరకు పెన్షన్ సదు పాయం కల్పిస్తున్న ప్పటికీ, ఇక్కడ అటువంటి అవకాశం కల్పించక పోవడం బాధాకర మన్నారు. కూటమి ప్రభుత్వం ఆలోచన చేసి ఇక్కడ కూడా పాత్రికేయులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని, అదే క్రమంలో పాత్రికేయులకు అక్రెడిటేషన్లు పునరుద్ధరించడం తో పాటు ఇళ్ల స్థలాలు కేటాయించి గృహాలు నిర్మించి ఇవ్వాలని, అదే విధంగా ఆరోగ్య భద్రత కల్పించాలని ఈ సందర్భంగా చింతపల్లి ప్రెస్ క్లబ్ పాత్రికేయులు కోరారు.